మరిన్ని కథనాల
కోసం
యూట్యూబ్‌లో
ప్రసారమవుతున్న
మీ
SREECHAKRA
NewsTVని
వీక్షించవచ్చు.
ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్.

https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

విలేకరులు కావలెను
శ్రీచక్ర
ఆంధ్రప్రదేశ్-తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల్లోని
అన్ని జిల్లాలు, తాలుకా, మండలాల్లో శ్రీచక్ర తెలుగు దినపత్రికలో
SREECHAKRA NewsTV లో వార్తల సేకరణకు విలేకరులు కావలెను.
జర్నలిస్టుగా రాణించాలనుకునేవారికి అవకాశం..
ఆసక్తి గల వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.
మీ..
డాక్టర్ హరినాథరెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్
9848334101
8333000509

సంపుటి 10 | సంచిక 151 | కర్నూలు | శుక్రవారం జూన్ 27, 2025 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

## బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనపై ప్రత్యేక దృష్టి పెట్టండి..

చట్టాలను సమర్థవంతంగా అమలు చేయండి..
బాల కార్మిక రహిత జిల్లాగా తీర్చిదిద్దండి..
బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించి బాల్యానికి భరోసా కల్పిద్దాం..
జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ

విజయవాడ,జూన్ 26(శ్రీచక్ర) :బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనపై ప్రత్యేక దృష్టి పెట్టి బాలకార్మిక రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనపై గురువారం జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అధ్యక్షతన ఆయన కార్యాలయంలో జిల్లా టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో కమిటీ అధ్యక్షులు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు రూపొందించిన చట్టాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. 18 సంవత్సరాలలోపు బాలలతో పనిచేయించే యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని, గుర్తించిన బాలలను బడిలో చేర్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రత్యేక బృందాల దాడులతో బాల కార్మిక వ్యవస్థ నుంచి విముక్తి పొందిన చిన్నారులకు మంచి భవిష్యత్తును కల్పించేందుకు విద్యావకాశాలు కల్పించాలని, అదే విధంగా నైపుణ్య కోర్సుల ద్వారా మంచి కెరీర్‌ను అందించేందుకు సమన్వయ శాఖల అధికారులు కృషిచేయాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. టాస్క్‌ఫోర్స్ బృందాలు దాడులను ఉధృతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. దాడులలో గుర్తించిన బాల కార్మికులకు వృత్తి విద్యాకోర్సులు, వొకేషనల్ కోర్సులలో చేర్పించి వారికి ఆసరా కల్పించాలన్నారు. బంగారు కుటుంబాలకు యజమానులు ఆర్థిక సహాయం అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వాసవి మహిళా మండలి స్వచ్ఛంద సంస్థలో నైపుణ్య శిక్షణ, వొకేషనల్ ఇంటర్‌మీడియట్ కోర్సులలో ఉచిత విద్యను అందించి శిక్షణ అందించాలని సూచించారు.

# శాంతిభద్రతలకు వఘాతం కలిగిస్తే కఠిన చర్యలు


మతవిద్వేషాలు రెచ్చగొట్టే వారిని ఏరిపారేస్తాం
ఏపి బ్రాండ్‌ను గత పాలకులు తుంగలో తొక్కారు
డ్రగ్స్, గంజాయి లేకుండా కఠిన చర్యలు
అడ్డొచ్చిన వారిని తొక్కేస్తూ ముందుకు వెళతాం
గుంటూరు మారథాన్‌లో సిఎం చంద్రబాబు నాయుడు




గుంటూరు,జూన్ 26(శ్రీచక్ర) : రాష్ట్రంలో మత విద్వేషాలు రెచ్చగొడితే ఊరుకోమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయడు హెచ్చరించారు. రాజకీయం ముసుగులో రౌడీయిజం చేస్తే తోక కట్ చేస్తానని వార్నింగ్ ఇచ్చారు. గురువారం గుంటూరులో యాంటీ నార్కొటిక్స్ డేలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. డ్రగ్స్ వ్యతిరేక ర్యాలీని ముఖ్యమంత్రి ప్రారంభించారు. గంజాయి సాగుతో దేశాన్ని, ఏపీని నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. ఏపీ బ్రాండ్‌ను గత పాలకులు నాశనం చేశారని ఆరోపించారు. డ్రగ్స్, గంజాయిపై యుద్ధాన్ని ప్రకటిస్తున్నానని ఉద్ఘాటించారు. అడ్డొస్తే తొక్కుకుంటూ వెళ్తాం.. వదిలిపెట్టమని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. గంజాయి ఎవరూ వాడినా వదిలిపెట్టమని.. లా అండ్ ఆర్డర్‌లో చాలా సమస్యలు చూశానని తెలిపారు. రాయలసీమలో ముఠాలను అణచివేసిన పార్టీ టీడీపీ అని గుర్తుచేశారు. రాబోయే రోజుల్లో ముఠా కక్షలు ఉండటానికి వీల్లేదని అన్నారు. మారితే మారండి.. మారకపోతే ఏపీలో ఉండే అర్హత లేదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. గంజాయి నిర్మూలన బాధ్యత కేవలం ప్రభుత్వానిదే కాదు.. ప్రతిపక్షాలు కూడా ముందుకువచ్చి ప్రజల్లో చైతన్యం తేవాలని సీఎం చంద్రబాబు కోరారు. చైతన్యం తెచ్చి ఓట్లు కోరాలి తప్ప రాజకీయ లబ్ది పొందుతామంటే కుదరదని తేల్చిచెప్పారు. ఈగల్ పేరుతో గంజాయిపై రాష్ట్రవ్యాప్తంగా డేగకన్ను వేశామని చెప్పుకొచ్చారు. 26 జిల్లాల్లో నార్కొటిక్ సెల్స్ ఏర్పాటు చేశామని వెల్లడించారు. ఈగల్ సెల్స్, టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు, స్కూళ్లలో ఈగల్ క్లబ్‌లు ఏర్పాటు చేశామని వివరించారు. మద్యం ఆదాయంలో 2 శాతాన్ని గంజాయి నిర్మూలనకు ఖర్చు చేస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. గత ప్రభుత్వం గంజాయి కట్టడిపై దృష్టి పెట్టలేదని సీఎం చంద్రాబాబు అన్నారు. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పోరాడితే గతంలో తెదేపా కార్యాలయంపై దాడి చేశారని మండిపడ్డారు. గంజాయి, డ్రగ్స్‌పై యుద్ధాన్ని ప్రకటిస్తున్నట్లు చెప్పారు. ఎవరు అడ్డువచ్చినా తొక్కుకుంటూ పోతామన్నారు. యాంటీ నార్కొటిక్స్ డే సందర్భంగా గుంటూరులో నిర్వహించిన వాకథాన్‌లో చంద్రబాబు పాల్గొన్నారు. అనంతరం శ్రీకన్వెన్షన్‌లో విద్యార్థులు, యువతో ఏర్పాటు చేసిన సదస్సులో ఆయన మాట్లాడారు. 'రాబోయే రోజుల్లో ముఠా కక్షలకు వీల్లేదు. రాయలసీమలో ముఠాలను అణచివేసిన పార్టీ తెదేపా. మతసామరస్యాన్ని కపాడుతాం. విద్వేషాలు రెచ్చగొట్టేవారిని అణిచివేస్తాం. గంజాయి బ్యాచ్‌కు సహకరించిన వారికి గుణపాఠం చెబుతాం. గంజాయిని నిర్మూలించడం ప్రభుత్వం బాధ్యతే కాదు... అందరు కలిసి చర్యలు తీసుకోవాలి. ప్రతిపక్షాలు కూడా ముందుకురావాలి. ప్రజల్ని మెప్పించి ఓట్లు వేయించుకోండి.. తప్పుడు పనులతో రాజకీయ లబ్ధి పొందాలనుకుంటే కుదరదు. 2021లో దేశంలో మొత్తం గంజాయి సాగులో 50శాతం ఏపీ, ఒడిశా నుంచే పండించారు. నాడు ఈ కార్యకలాపాలకు విశాఖ కేంద్రంగా ఉండటం బాధ కలిగించిందని సీఎం అన్నారు. ' గంజాయికి బానిసలవ్వడం వల్ల కుటుంబ సభ్యులు ఇబ్బందులు పడుతున్నారు. గంజాయి వినియోగం వల్ల అసాంఘిక చర్యలకు పాల్పడుతూ జీవితం నాశనం చేసుకుంటున్నారు. మెడికల్ షాపుల్లోనూ మత్తుపదార్థాలు అమ్ముతున్నారు. 'ఈగల్' పేరుతో గంజాయిపై రాష్ట్ర వ్యాప్తంగా డేగ కన్ను ఉంటుంది. ఇప్పటికైనా మారకపోతే రాష్ట్రంలో ఉండేందుకు అర్హత లేదు. ఎవరైనా ఆడబిడ్డల జోలికి వస్తే.. అదే వారికి చివరి రోజు అవుతుంది. 26 జిల్లాల్లో నార్కొటిక్స్ సెల్స్ ఏర్పాటు చేశాం. పాఠశాలల్లో ఈగల్ క్లబ్‌లు ఏర్పాటు చేశాం. 1972కు మెసేజ్ పంపితే కాపాడే బాధ్యత తీసుకుంటాం. మద్యం ఆదాయంలో 2శాతం డ్రగ్స్ నిర్మూలనకు ఖర్చు చేస్తాం. రాష్ట్రంలోని 3 ప్రాంతాల్లో 56 డీఅడిక్షన్ కేంద్రాలు ఏర్పాటు చేస్తాం. డ్రగ్స్ వ్యతిరేక ప్రచారానికి సినీనటులు కూడా ముందుకురావాలి. ప్రజా చైతన్యం కోసం కృషి చేయాలి' అని చంద్రబాబు పిలుపునిచ్చారు. కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, హోం మంత్రి అనిత, పలువురు ప్రజాప్రతినిధులు ఉన్నతాధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రాజమహేంద్రి అంటేనే గోదావరి

ఎందరో మహానుభావులకు జన్మస్థానం
పర్యాట రంగంతో ఏటా 4లక్షల మందికి ఉపాధి
అఖండ గోదావరికి శంకుస్థాపనలో డిప్యూటి సిఎం పవన్







రాజమహేంద్రవరం,జూన్26(శ్రీచక్ర) రాజమహేంద్రవరం అంటే గుర్తుకొచ్చేది గోదావరి తీరమని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. పుష్కర ఘాట్ వద్ద అఖండ గోదావరి ప్రాజెక్టుకు గురువారం ఉదయం కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి మంత్రులు నిమ్మల రామానాయుడు, కందుల దుర్గేష్, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి స్థానిక నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. రాజమండ్రి అంటే గుర్తుకొచ్చేది గోదావరి తీరం అన్నారు. అలాగే డొక్కా సీతమ్మ, ఆదికవి నన్నయ్యకు జన్మనిచ్చిన నేల గోదావరి ప్రాంతమని పేర్కొన్నారు. మరోవైపు రూ.430 కోట్లతో ఏపీలో పర్యాటక ప్రాజెక్టులు చేపడుతున్నట్లు డిప్యూటీ సీఎం చెప్పుకొచ్చారు. తీరం వెంట నాగరికత, భాష అన్నీ అభివృద్ధి చెందుతాయని చెప్పారు. ఆంధ్రుల అన్నపూర్ణగా పేరుగాంచిన డొక్కా సీతమ్మకు జన్మనిచ్చిన నేల ఇది అని చెప్పారు. 'ఆదికవి నన్నయ్యతో పాటు ఎంతో మంది కళాకారులకు జన్మనిచ్చిన నేల ఇది. ఎంతో కాలంగా ఉన్న కలను సాకారం చేసే దిశగా ముందుకెళ్లడం ఆనందదాయకం. పర్యాటక రంగంలో యువతకు ఎక్కువ ఉపాధి అవకాశాలు ఉంటాయి. ప్రాజెక్టు పూర్తయితే ఏటా 4 లక్షల మంది పర్యటకులు పెరిగే అవకాశముంది. శక్తిమంతమైన నాయకులు, ప్రభుత్వం ఉంటే అభివృద్ధి వేగవంతమవుతుందన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా ఆపగలిగామంటే దానికి కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ కారణం. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఆయన ప్రత్యేక కృషి చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పర్యటక కేంద్రాలకు పునరుజ్జీవం అందించాలని కోరుతున్నాం. రాజస్థాన్‌లో వీరులు పుట్టిన నేల నుంచే గజేంద్ర సింగ్ షెకావత్ వచ్చారు. ఆంధ్రుల పౌరుషం ఉన్న ఈ నేల స్వభావాన్ని అర్థం చేసుకుంటున్నారని పవన్ కల్యాణ్ చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనలతో పర్యాటక రంగంలో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్‌తో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వేగంగా అభివృద్ధి చేస్తున్నాయని ప్రశంసించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా కేంద్ర మంత్రి షెకావత్ సహకారం అందించారన్నారు. అలాగే పోలవరం ప్రాజెక్టు కోసం షెకావత్ సహకారం అందించారని కొనియాడారు. ఏపీలో 974 కిలోమీటర్ల నదీ తీరం ఉందని, విదేశాల్లో నదీ తీరాలను పర్యాటక రంగంగా అభివృద్ధి చేసిన విధంగా అఖండ గోదావరి ప్రాజెక్టును పర్యాటకంగా తీర్చిదిద్దుతామన్నారు. 2035 నాటికి రాష్ట్రవ్యాప్తంగా ఏపీలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తామని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

# 345 గుర్తింపులేని రాజకీయ పార్టీలపై అనర్హత

### ఎన్నికల సంఘం సంచలన నిర్ణయం

న్యూఢిల్లీ,జూన్ 26(శ్రీచక్ర) : రాజకీయ పార్టీగా నమోదై ఎన్నికల్లో పోటీ చేయని రాజకీయ పార్టీలపై ఎన్నికల సంఘం కొరడా ఝుళిపించింది. 2019 నుంచి ఇప్పటి వరకు గడిచిన ఆరేళ్లలో ఒక్క ఎన్నికల్లోనూ పోటీ చేయని 345 గుర్తింపులేని నమోదిత రాజకీయ పార్టీలను గుర్తించి వాటిని డీలిస్ట్ చేసే పక్రియను ప్రారంభించింది. ఆయా పార్టీల కార్యాలయాలు కూడా ఎక్కడా లేవని ఈసీ గుర్తించి ఈ నిర్ణయం తీసుకుంది. ఈ జాబితాలో వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన పార్టీలు ఉన్నాయని ఈసీ పేర్కొంది. ఎన్నికల సంఘం వద్ద సుమారు 2800కి పైగా గుర్తింపులేని నమోదిత రాజకీయ పార్టీలు ఉన్నాయి. సాధారణంగా ఒక పార్టీ గుర్తింపు పొందాలంటే సాధారణ ఎన్నికల్లో కనీసం 6? ఓట్లను లేదా నిర్దిష్ట సంఖ్యలో సీట్లను గెలుచుకోవాలి. మిగిలిన పార్టీలను నమోదిత గుర్తింపులేని పార్టీలుగానే పరిగణిస్తారు.


# మద్యం మాఫియాను పెంచి పోషించారు

ఐదేళ్ల పాలనలో రైతులను నట్టేట ముంచారు
ప్రజా సమస్యలపై మాట్లాడే నైతిక హక్కులేదు
జగన్ తీరుపై మండిపడ్డ పిసిసి చీఫ్ షర్మిల

విజయవాడ,జూన్ 26(శ్రీచక్ర) : ప్రజా సమస్యలపై మాట్లాడే నైతిక హక్కు జగన్‌కి లేదని ఆంధప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ధ్వజమెత్తారు. ఐదేళ్లు అధికారంలో ఉండి మద్యం మాఫియా నడిపించారని ఆరోపించారు. రైతులను నట్టేట ముంచారని ఫైర్ అయ్యారు. ఈ మేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఆంధప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం విజయవాడలోని కాంగ్రెస్ కార్యాలయంలో షర్మిల మీడియాతో మాట్లాడారు. రైతులు చనిపోతున్నా జగన్ కనీసం పట్టించుకోలేదని వైఎస్ షర్మిల మండిపడ్డారు. వైఎస్సార్ చేపట్టిన జలయజ్ఞాన్ని కూడా నిర్లక్ష్యంగానే వదిలేశారని విమర్శలు చేశారు. ఆరునెలల్లో మొత్తం ప్రాజెక్ట్‌లు పూర్తి చేస్తానని జగన్ చెప్పారని.. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క ప్రాజెక్ట్‌ని కూడా పూర్తి చేయకుండా నిర్లక్ష్యం చేశారని దుయ్యబట్టారు. ఐదేళ్లలో ప్రజా సమస్యలను ఎందుకు పరిష్కరించలేదని ప్రశ్నించారు. కనీసం వైసీపీ కార్యకర్తలకు కూడా అందుబాటులో లేకుండా పోయారని.. ఇప్పుడేమో 2.0 అంటూ మొహం చూపిస్తాడట అని ఎద్దేవా చేశారు వైఎస్ షర్మిల. 'ప్రజలను నమ్మించే ప్రయత్నం జగన్ చేస్తాడట. ఆయనకి ప్రజా సమస్యలు కాదు.. కావాల్సినవి బలప్రదర్శనలు. అందుకే పర్యటనల పేరుతో బలప్రదర్శనలు చేస్తున్నారు. జగన్ చేసిన బలప్రదర్శనలకు ముగ్గురు బలి అయ్యారు. ఆయన ప్రదర్శనలపై ఏపీ ప్రభుత్వం నిషేధం విధించాలి. హత్యలు చేసిన వాళ్లు, చంపిన వాళ్లు ఒప్పుకుంటారా..? వివేకా బాబాయినీ హత్య చేయించి సునీత మీదే తోశాడు. ఇప్పుడు సింగయ్యను చంపి ఏఐ అంటున్నారు. బాబాయిని చంపి సునీత మీద నెట్టివేసిన వాళ్లకు సింగయ్య మృతి మీద అబద్దాలు చెప్పడం ఒక లెక్కా..? వివే [illegible] ంది.

# డబుల్ ఇంజన్ సర్కార్‌తో వేగంగా అభివృద్ధి

ఏపి అభివృద్ధికి చంద్రబాబు పక్కా ప్రణాళిక
కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్



రాజమండ్రి,జూన్26(శ్రీచక్ర) : ప్రధానమంత్రి నరేంద్రమోదీ విజన్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్లానింగ్‌తో ఏపీలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ఉద్ఘాటించారు. గత ఏడాది కాలంగా రూ.450 కోట్లను వివిధ ప్రాజెక్ట్‌ల కింద ఖర్చు చేశామని వెల్లడించారు. టూరిజం శాఖ తరపున ఏడు ప్రాజెక్ట్‌లకు ఈ నిధులు వెచ్చించామని తెలిపారు. గురువారం రాజమండ్రిలో కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్ పర్యటించారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో కలిసి అఖండ గోదావరి, సైన్స్ సెంటర్, ఫారెస్ట్ అకాడమీకి శంకుస్థాపన, ప్రారంభోత్సవాల్లో గజేంద్ర సింగ్ షెకావత్ పాల్గొన్నారు. అనంతరం కేంద్రమంత్రి మీడియాతో మాట్లాడారు. డబుల్ ఇంజన్ సర్కార్‌తో ఏపీ వేగంగా అభివృద్ధి చెందుతోందని కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ పేర్కొన్నారు. చంద్రబాబుని కలిసి పలు ప్రాజెక్ట్‌లపై కూడా చర్చించామని తెలిపారు. ఇరిగేషన్, టూరిజం అభివృద్ధికి కేందప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోందని అన్నారు. ప్రణాళికాబద్ధంగా ప్రాధాన్యత క్రమంలో పనులు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. పెహల్గాంలో పరిస్థితులు పూర్తిగా అదుపులోకి వచ్చాయని చెప్పారు. పర్యాటకులు స్వేచ్ఛగా అక్కడ ప్రాంతాలను సందర్శించవచ్చని తెలిపారు. మరో పదిహేను రోజుల్లో అక్కడ పర్యాటకుల సందడి మొదలవుతుందని గజేంద్ర సింగ్ షెకావత్ పేర్కొన్నారు. ఎమర్జెన్సీపై కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ కీలక వ్యాఖ్యలు చేశారు. '1975 జూన్ 25వ తేదీన భారతదేశంలో అత్యవసర పరిస్థితి విధించబడింది. ఇది ప్రజాస్వామ్యంపై అతిపెద్ద దాడి. అప్పటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ అన్ని ప్రాథమిక హక్కులను కాలరాశారు. పత్రికలపై ఆంక్షలు పెట్టి అరాచకాలు వెలుగులోకి రాకుండా అడ్డుకున్నారు. లక్షమందికిపైగా అన్యాయంగా అరెస్టులు చేశారు. ప్రజాస్వామ్యాన్ని నియంతృత్వంగా మార్చారు. సంజయ్ గాంధీ నియంతలా ప్రజల మీద పడి అరాచకాలకు పాల్పడ్డాడు. ప్రజల ఐక్యపోరాటంతో చివరకు ప్రజాస్వామ్యం విజయం సాధించింది. నియంతృత్వానికి వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడిన కోట్లాది మంది త్యాగాలను ఈ సందర్భంగా దేశం గుర్తుచేసుకుంటుంది.

# సంపాదకీయం

## స్థానిక ఎన్నికల్లో బిసి రిజర్వేషన్ల సమస్య !

స్థానిక ఎన్నికల నిర్వహణకు హైకోర్టు లైన్ క్లీయర్ చేయడంతో పాటు, డెడ్లైన్ కూడా విధించింది. మరోవైపు 42శాతం బిసి రిజర్వేషన్లు అమలు చేసే ఎన్నికలు నిర్వహించాలని బిఆర్ఎస్, బిజెపి డిమాండ్ చేస్తున్నాయి. కులగణన చేసి చరిత్ర సృష్టించామని, మోడీకి సవాల్ విసిరామని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి బిసి రిజర్వేషన్ల అమలు అంత సులువు కాదు. స్థానిక ఎన్నికల్లో ఎలా అమలు చేస్తారన్నదానికి అసలు ప్రణాళిక ఉందా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. కేంద్రం దీనికి ఆమోదం తెలిపితేనే ముందుకు సాగం సాధ్యం అవుతుంది. ఎన్నికలను 3 నెలల్ఓగా పూర్తి చేయాలని హైకోర్టు గడువు విధించడంతో బీసీ రిజర్వేషన్ల అమలుపై రాష్ట్ర సర్కారు కసరత్త చేయాల్సి ఉంది. ఎలా చేస్తే అడుగు ముందుకు పడుతుందో ఇప్పుడు సవాల్ కానుంది. కేంద్రాన్ని తిడుతూ పోతే సమస్య పరిష్కారం కాదు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం.. విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లులను ఉభయ సభల్లో ఆమోదించి, రాష్ట్రపతి ఆమోదం కోసం ఇప్పటికే పంపించింది. ప్రస్తుతం ఈ రెండు బిల్లులు అక్కడే పెండింగ్లో ఉన్నాయి. వీటిని ఆమోదింప చేయాలని ఢిల్లీలో ధర్నా కూడా నిర్వహించారు. కిషన్రెడ్డి ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. అయితే బిసి కులగణన అంతా తప్పుల తడకగా ఉందని బిజెపి వాదిస్తోంది. మరోవైపు కేంద్రం చేసే గణనకే చట్టబద్దత ఉంటుంది. ఈ క్రమంలో ఎన్నికల్లో ఇచ్చి న హామీ మేరకు లేదా పదేపదే ప్రకటించిన మేరకు రాష్ట్ర ప్రభుత్వమే 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చే అంశాన్ని ఎలా అమలు చేస్తారన్నది చూడాలి. ప్రస్తుతం ఎస్సీలకు 18, ఎస్టీలకు 10 శాతం రిజర్వేషన్లు అమలవుతున్నాయి. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ప్రకటిస్తే మొత్తం రిజర్వేషన్లు 70 శాతం చేరే అవకాశం ఉన్నది. ఎట్టి పరిస్థితుల్లోనూ రిజర్వేషన్లు 50 శాతం మించరాదని ఇప్పటికే సుప్రీంకోర్టు స్పష్టంచేసింది. అందువల్ల ప్రభుత్వ నిర్ణయాన్ని ఎవరైనా కోర్టుల్లో సవాల్ చేస్తే మొత్తం ఎన్నికల పక్రియ నిలిచిపోయే ప్రమాదం ఉన్నది. అలాంటప్పుడు కేంద్రం అంగీకరించకుండా 42శాతం రిజర్వేషన్లు సాధ్యం కాదు. అది కాకుంటే స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లు కూడా సాధ్యం కావు. అందువల్ల పార్టీ పరంగా 42శాతం బిసి రిజర్వేషన్లు ఇస్తామనే ప్రకటన చేయడం మినహా మరోమార్గం లేదు. బిసి రిజర్వేషన్ల బిల్లులను పార్లమెంట్లో ఆమోదించి, 9వ షెడ్యూల్లో చేర్చడం ద్వారా తమిళనాడుకు కల్పించినట్లే తమకు రక్షణ కల్పించాలని కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరుతున్నది. కానీ కేంద్రం నుంచి ఇప్పటివరకూ ఎలాంటి స్పందన రాలేదు. మరోవైపు ఎట్టి పరిస్థితుల్లో రిజర్వేషన్లు 50 శాతం మించరాదనే సుప్రీంకోర్టు తీర్పు ఉన్నది. దీంతో కోర్టు తీర్పులు, రాజ్యాంగ నిబంధనలులాంటి అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని ముందుకెళ్లాల్సి ఉంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును గత మార్చిలోనే అసెంబ్లీ అమోదించింది. కానీ బీసీ రిజర్వేషన్ల పెంపు రాష్ట్ర పరిధిలో తీసుకునే నిర్ణయం కాకపోవడంతో గవర్నర్ ఆ బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం పంపారు. ప్రస్తుతం ఇది రాష్ట్రపతి వద్ద పెండింగ్లో ఉంది. దీనిపై ఇప్పటివరకూ రాష్ట్రపతి ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఈ విషయంలో న్యాయ నిపుణులను సంప్రదించి, ఆచితూచి అడుగేయాలని భావిస్తున్నట్లుగా కనిపిస్తోంది. రాష్ట్రపతి వద్ద పెండింగ్లో ఉన్న బిల్లులను ఆమోదించేలా కేంద్రంపై ఒత్తిడి తేవడంపైనా ప్రభుత్వం ఆలోచించాల్సి ఉంది. అయితే రాజ్యాంగ పరంగా సాధ్యాసాధ్యాలను పరిశీలించిన తరవాతే రాష్ట్రపతి ఆఓదం తెలుపుతారు. కాబట్టి ఇలాంటి విషయాల్లో రాష్ట్రపతి కూడా న్యాయ సలహాకు పంపుతారు. స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల అమలుకు నేరుగా రాష్ట్ర ప్రభుత్వమే జీవో ఇవ్వడం సాధ్యమువుతందా అన్న విషయం కూడా ప్రభుత్వం ఆలోచన చేయాలి. ఇలా చేయడం వల్ల వచ్చే న్యాయపరమైన చిక్కులపైనా ప్రభుత్వం ఆరా తీస్తున్నది. నిజానికి ఇప్పుడున్న పరిస్థితుల్లో అంటే ఈ మూడు నెలల్లో కేంద్రం నుంచి సానుకూల నిర్ణయం రాకపోవచ్చు. అందువల్ల పార్టీపరంగా బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇచ్చి.. ఎన్నికలకు వెళ్లడమే ఉత్తమం. మరోవైపు హైకోర్టు తీర్పు తరవాత పంచాయితీ ఎన్నికలకు సంబంధించి ప్రభుత్వం సానుకూలంగానే ఉన్నట్లు కనిపిస్తోంది. ఎందుకంటే హైకోర్టు తీర్పు తర్వాత సీఎస్ రామకృష్ణారావును పంచాయతీరాజ్ శాఖ ఉన్నతాధికారులు కలిసి చర్చించారు. ఈ సందర్భంగా కోర్టు తీర్పులోని అంశాలను వివరించారు. రిజర్వేషన్లపై క్లారిటీ వస్తే.. వెంటనే ఎన్నికల పక్రియ ప్రారంభించేం దుకు సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. ఇదే విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డికి సీఎస్ రామకృష్ణారావు వివరించినట్లు తెలిసింది. రిజర్వేషన్ల బిల్లుపై రాష్ట్రపతి నుంచి ఎలాంటి ఆమోదం రాకుంటే తమిళనాడు తరహాలో సుప్రీంకోర్టు మెట్లెక్కాలని కొందరు సూచించినట్లు సమాచారం. మరోవైపు తెలంగాణలో కులగణన, ఇక్కడి నుంచి వెళ్లిన రిజర్వేషన్ల బిల్లులపై కేంద్రం పెద్దగా స్పందించడం లేదు.






అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం కార్యక్రమం సందర్భంగా గురువారం రాజ్ విహార్ నుండి కలెక్టరేట్ వరకు నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, డిఐజి కోయ ప్రవీణ్ ,కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ , పాణ్యం శాసనసభ్యులు గౌరు చరిత, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు,నగర మేయర్ బి.వై.రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు జిల్లాను మాదక ద్రవ్య రహిత జిల్లాగా తీర్చిద్దుదాం:జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా






కర్నూలు, జూన్ 26 (శ్రీచక్ర): కర్నూలు జిల్లాను మాదక ద్రవ్య రహిత జిల్లాగా తీర్చిద్దుదాం అని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. గురువారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, డిఐజి కోయ ప్రవీణ్, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, పాణ్యం శాసనసభ్యులు గౌరు చరిత, నగర మేయర్ బి.వై.రామయ్య తదితరులు, ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 1989 నుండి జూన్ 26 వ తేదీన అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. డ్రగ్స్ బారిన పడి జీవితాలు నాశనం అవుతున్నాయని, ఇలాంటి డ్రగ్స్ మహమ్మారిని నాశనం చేయకపోతే, మానవాళి మొత్తం నాశనం అయిపోతుందన్నారు. అందుకే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డ్రగ్స్ రహిత సమాజాన్ని రూపొందించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాయన్నారు. డ్రగ్స్ వాడకం వల్ల తాత్కాలిక ఆనందం మాత్రమే లభిస్తుందని, ఒత్తిడి వల్లో లేక ఆనందం లభిస్తుందనో డ్రగ్స్ వాడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. ముఖ్యంగా విద్యార్థులు, యువత డ్రగ్స్ వాడకుండా తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలన్నారు.. గతంలో చదువుతో పాటు మనసుకు ఉల్లాసం కలిగేలా ఆటలు, సంగీతం ఇలాంటి ఏదో ఒక వ్యాపకం ఉండేదని, ప్రస్తుతం అలాంటివి లేకుండా చదువు మాత్రమే ఉండడం వల్ల విద్యార్థులు ఒత్తిడి కిలోన ఇలాంటి అలవాట్లకు లోనవుతున్నారని, తల్లిదండ్రులు తమ పిల్లలకు కల్చరల్ యాక్టివిటీస్ లో కానీ క్రీడల లాంటి కార్యక్రమాల్లో భాగస్వాములను చేస్తే దురలవాట్లకు లోను కాకుండా ఉంటారని కలెక్టర్ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వము మాదకద్రవ్య రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు అనేక కార్యక్రమాలను చేపడుతోందని కలెక్టర్ తెలిపారు. ఇందులో భాగంగా మాదకద్రవ్యాలను నియంత్రించడం, ప్రజల్లో అవగాహన తీసుకురావడం,మాదకద్రవ్యాలు సేవించే వారికి రిహాబిలిటేషన్, చికిత్స అందించడం కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు జిల్లాలో ప్రతినెల మాదక ద్రవ్యాల నియంత్రణ కోసం వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు.. ప్రతి పాఠశాలలోనూ, కళాశాలలోనూ విద్యార్థులకు అవగాహన కలిగిస్తూ, శాశ్వతంగా బోర్డులను ఏర్పాటు చేసి ప్రతిజ్ఞను రాయించడం జరుగుతోందన్నారు.. మత్తు పదార్థాలు సరఫరా వినియోగంపై నిఘా ఉంచడం జరుగుతోందన్నారు. ఎక్కడైనా మత్తుపదార్థాల సాగు, వినియోగం లాంటివి తెలిసినప్పుడు టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని కలెక్టర్ సూచించారు. మత్తు పదార్థాల బారిన పడకుండా, మంచి నడవడికను అలవర్చుకోవాలని కలెక్టర్ విద్యార్థినీ విద్యార్థులు యువతకు సూచించారు మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించేందుకు మనమందరం సమిష్టిగా కృషి చేద్దామని కలెక్టర్ కోరారు. కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర , యోగాంధ్ర కార్యక్రమాలతో రాష్ట్రం లో ఉండే ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు యోగాంధ్ర కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా నిర్వహించారన్నారు. అదే విధంగా ఈరోజు యువత కి మాదకద్రవ్యాల వాడకంపై అవగాహన కల్పించే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా ఈరోజు ప్రతి జిల్లాలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవ కార్యక్రమాలను నిర్వహించారన్నారు. ప్రతిరోజు న్యూస్ పేపర్ లో వచ్చే కథనాలు చూసినట్లయితే 10 శాతం మత్తు పదార్థాలు వల్ల కలిగే సంఘటనలే ఉంటాయన్నారు. మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాల గురించి యువత తెలుసుకొని మంచి మార్గంలో నడిచి జీవితంలో స్థిర పడాలని ఎంపీ యువత కి సూచించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని గంజాయి రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే రాష్ట్ర ముఖ్యమంత్రి లక్ష్యమని, అందుకనుగుణంగా డ్రోన్స్, శాటిలైట్ ప్రక్రియల ద్వారా రాష్ట్రంలో గంజాయి సాగును పూర్తిగా నిర్మూలించేందుకు కృషి చేస్తున్నారని ఎంపీ తెలిపారు. డీఐజీ కోయ ప్రవీణ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి గారి స్ఫూర్తి పిలుపుమేరకు మాదకద్రవ్యాల నియంత్రణకు పెద్ద ఎత్తున కార్యక్రమాలను చేపట్టడం జరుగుతోందని తెలిపారు. బంగారు భవిష్యత్తు కలిగిన యువత మత్తు పదార్థాలకు బానిసై జీవితాలు నిర్వీర్యం చేసుకుంటున్నారని తెలిపారు. ఒకప్పుడు ఉమ్మడి కుటుంబాలు ఉండటంవల్ల ఒత్తిడి లాంటి పరిస్థితులు ఉండేవి కాదని, ప్రస్తుతం చిన్న కుటుంబాల వల్ల, తల్లిదండ్రులు ఉద్యోగాలు చేయడం వల్ల, ఒంటరి తనంతో మానవ సంబంధాలు దెబ్బ తిని, యువత ఇలాంటి అలవాట్లకు లోను అవుతున్నారని తెలిపారు.. మానవ సంబంధాలు, కుటుంబ సంబంధాలు దృఢంగా ఉంటే ఇలాంటి అలవాట్లకు ఆస్కారం ఉండదని డిఐజీ అభిప్రాయపడ్డారు. 1960లో రాష్ట్రంలో గంజాయి సాగు మొదలైందని, విశాఖపట్నం, గోదావరి ప్రాంతాల్లో శిలోన్ నుంచి వచ్చిన తమిళ కార్మికులు వారి వెంట తెచ్చుకున్న గంజాయి విత్తనాల తో ఈ సాగు మొదలైందని డీఐజీ తెలిపారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వము మాదకద్రవ్యాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని డీఐజీ వివరించారు.పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ డ్రగ్స్ తీసుకోవడం వల్ల యువత జీవితం నాశనం అవుతుందన్నారు... కేవలం ఒకరి జీవితమే నాశనం కావడం కాకుండా వారి కుటుంబం అంతా చిన్నాభిన్నమవుతుందన్నారు. గతంలో డ్రగ్స్ కేవలం పెద్ద పెద్ద నగరాలలో మాత్రమే ఉండేవని ఇప్పుడు జిల్లాలకు కూడా వ్యాప్తి చెందిందన్నారు. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మాదకద్రవ్యాలను నిర్మూలించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించామన్నారు. వీటిని నిర్మూలించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అధికారిని సైతం నియమించడంతో పాటు మంత్రుల కమిటీని కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు... అంతే కాకుండా ఎక్కడైతే గంజాయి సాగు జరుగుతుందో వాటిని నాశనం చేసే విధంగా డ్రోన్స్ కూడా రాష్ట్ర ప్రభుత్వం ఉపయోగిస్తున్నారన్నారు. గంజాయి రవాణా, వినియోగం ఎక్కడ జరిగిన వారిని కఠినంగా శిక్షించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. గత గంజాయి సాగు బాగా పెరిగిందని, మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గంజాయి సాగును పూర్తిగా నియంత్రించారన్నారు గతంలో 11,000 ఎకరాలు సాగులో ఉన్న గంజాయి సాగు ఇప్పుడు 100 ఎకరాలు కంటే తగ్గిపోయిందన్నారు. 444 మందిని అరెస్ట్ చేశారన్నారు. పిల్లల ప్రవర్తన ఏ విధంగా ఉందనే దాని మీద తల్లితండ్రులు గమనిస్తూ ఉండాలన్నారు. రాష్ట్రంలో ఉండే ప్రజలు అందరూ ఆరోగ్యంగా ఉండాలని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నెల రోజులపాటు యోగాంధ్ర కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందన్నారు. సంబంధిత కార్యక్రమాల ద్వారా వరల్డ్ రికార్డ్ అందుకోవడం జరిగిందన్నారు.. ప్రధాన నరేంద్ర మోదీ కూడా అభినందించడం జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అన్నపూర్ణ ఆంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వ్యసనాన్ని మొగ్గలోనే త్రుంచి వేయాలని సూచించారు. యువత మరియు కాలేజీ విద్యార్థులకు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఎక్కడైనా ,కళాశాల, పాఠశాలలలో ఎవరైనా యువత మాదక ద్రవ్యాలకు అలవాటుపడినట్లు తెలిస్తే టోల్ ఫ్రీ నెంబర్ 1972 కి కాల్ చేసి సమాచారం అందించాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ విషయంలో ఎవరికీ భయపడవలసిన అవసరం లేదని తెలిపారు. సమాచారం అందించిన వారికి రివార్డులు కూడా అందజేస్తామన్నారు. ఎక్కడైనా డ్రగ్స్ కలిగి ఉన్నా, సరఫరా చేస్తున్నా, సేవించిన వారి పై ఎన్డీపీఎస్ యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలుంటాయన్నారు. 6 నెలల వరకు బెయిల్ కూడా రాదన్నారు. యువత డ్రగ్స్ మత్తులో పడితే దొంగతనాలు చేస్తారన్నారు. పెద్ద పెద్ద నేరాలు కూడా చేస్తారన్నారు. డ్రగ్స్ అలవాటు పడిన వారికి రిహాబిలిటేషన్ సెంటర్ లో అన్ని సౌకర్యాలు కల్పించి కౌన్సిలింగ్ చేసి వారిని మాదక ద్రవ్యాల వినియోగం నుండి బయటకు తీసుకుని వచ్చి ఆరోగ్యవంతులను చేస్తామని తెలియజేశారు. కర్నూలు మేయర్ బి వై రామయ్య మాట్లాడుతూ.. పట్టణాలలో ఉన్న మాదక ద్రవ్యాల వినియోగం కల్చర్ ఇప్పుడు ఇతర ప్రాంతాలకు ప్రాకుతూ ఉండడమే కాకుండా రకరకాల వ్యసనాలకు యువత గురి అవుతున్నారని తెలిపారు.. తల్లిదండ్రులు తమ పిల్లలపై గట్టి నిఘా ఉంచి వారిని మత్తు పదార్థాల కు బానిసలు కాకుండా చూడాలని కోరారు. అవసరం మేరకే పిల్లలకు డబ్బులు ఇవ్వాలని సూచించారు. అధికంగా ధనం పిల్లలకు అందుబాటులో ఉంచరాదని తెలియజేశారు. ఈ మధ్య కోట్ల రూపాయల విలువైన మాదక ద్రవ్యాలను కడుపులో ఉంచి రవాణా చేస్తున్నారని తెలిపారు.. ప్రతి ఒక్కరూ మాదకద్రవ్యాల వాడకం , రవాణా విషయం తెలిసిన వెంటనే ఈగల్ 1972 టోల్ ఫ్రీ నెంబర్ కు తెలియజేయవలసిందిగా కోరారు. సమావేశాన్ని ఉద్దేశించి కేర్ కమిటీ సభ్యుడు రాజేంద్రప్రసాద్ , స్ఫూర్తి రిహాబిలిటేషన్ శివ శంకర్ , సైకియాట్రి స్ట్ డాక్టర్ చైతన్య కుమార్, విద్యార్థినులు జయశ్రీ , సాహితీ , నయోమిక లు మాదకద్రవ్యాల వినియోగం వాటి వలన జరిగే నష్టాల గురించి వివరించారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. తొలుత కర్నూలు రాజ్ విహార్ సెంటర్ నుండి కలెక్టరేట్ వరకు నిర్వహించిన భారీ ర్యాలీని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా , డి ఐ జి కోయ ప్రవీణ్, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, పాణ్యం శాసనసభ్యులు గౌరు చరిత, ఎస్పీ విక్రాంత్ పాటిల్ , కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కర్నూలు మేయర్ బి వై రామయ్య ప్రారంభించి ర్యాలీలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీదేవి, అసిస్టెంట్ కమిషనర్ హనుమంతరావు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ సుధీర్ బాబు,అసిస్టెంట్ ఎక్సైజ్ కమిషనర్ రామకృష్ణారెడ్డి, ఈగల్ టీమ్ ఎస్ఐ సుజన్ కుమార్, ఇంచార్జి డిఆర్ఓ వెంకటేశ్వర్లు, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, ఐసిడిఎస్ పిడి నిర్మల, మెప్మా పిడి నాగశివ లీల కళ, డిఈఓ శామ్యూల్ పాల్, తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీ కుని జింక మృతి



మంత్రాలయం , జూన్, 26, (శ్రీచక్ర) : గుర్తు తెలియని వాహనం ఢీ కుని జింక మృతి చెందిన సంఘటన మంత్రాలయం మండల పరిధిలోని కల్లుదేవ కుంట గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం జింక రోడ్డు దాటుతుండగా ఎమ్మిగనూరు వైపునుంచివస్తున్న వాహనం జింకను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంజింకకాలు విరిగిం ది. స్థానికులుమంత్రాలయం పోలీసులు సమాచారం అంది ంచారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని జింక ను పోలీసు స్టేషన్ కు తీసువెళ్ళారు. కొద్ది సేపటి జింక మృతి చెందింది.ఎస్ఐ శివాంజుల్ ఫారెస్ట్ అధికారులు సమాచారం అందించారు.

## వాల్మీకులకు ఎస్టీ హోదా కల్పించాలి -బివిఎస్ రాష్ట్ర అధ్యక్షులు అంజన్న




మంత్రాలయం ,జూన్ 26,(శ్రీచక్ర) : బోయ వాల్మీకులకు ఎస్టీ హోదా కల్పించాలని వాల్మీకి బివిఎస్ రాష్ట్ర అధ్యక్షులు అంజన్న డిమాండ్ చేశారు. గురువారం నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయంలో బివిఎస్ నాయకుల ఆధ్వర్యంలో వాల్మీకుల ఎస్టి పునరుద్ధనకై ఆర్టీసీ బస్టాండ్ నుండి రాఘవేంద్ర సర్కిల్ మీదుగా ర్యాలీ తో వచ్చి బస్టాండ్ సమీపంలో ఉన్న వాల్మీకి విగ్రహానికి పూలమాలల వేసి తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 2019 అసెంబ్లీ ఎన్నికల్లో కర్నూల్ ఎస్టీ బీసీ గ్రౌండ్లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బోయ వాల్మీకులకు ఎస్టీ హోదా కల్పిస్తానని చెప్పడం జరిగిందని , ఆ హామీని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ రమాదేవికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బివిఎస్ మంత్రాలయం నియోజకవర్గం అధ్యక్షులు శేఖర్ , కార్యదర్శి ఈరన్న , బివిఎస్ నాయకులు మహిళలు పాల్గొన్నారు.

## కన్యాకుమారి దేవిని దర్శించుకున్న పీఠాధిపతులు



మంత్రాలయం, జూన్ 26(శ్రీచక్ర) : తమిళనాడులోని కన్యాకుమారి లో ఉన్న శ్రీ కన్యాకుమారి దేవిని మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠం పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్రతీర్థులు గురువారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థలకు ఆలయ అధికారులు సాంప్రదాయ పద్ధతిలో ఘనంగా స్వాగతం పలికారు. వారు కన్యాకుమారి దేవిని దర్శించుకున్న అనంతరం ఆలయ అధికారులు పీఠాధిపతులకు శేషవస్త్రం, ఫల పుష్పాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో, ఆలయ అధికారులు, అర్చకులు, మఠం అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద మృతులుకు మంత్రి సుభాష్ నివాళులు. ఘటన దిగ్భ్రాంతిని గురిచేసింది

రామచంద్రపురం, జూన్ 26( శ్రీచక్ర)డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం ఆలమూరు మండలానికి చెందిన సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్(ఎస్ఐ) ఎం. అశోక్, కానిస్టేబుల్ జీవన్ విధినిర్వహణలో ప్రాణాలు కోల్పోవడం తనను ఎంతగానో కలసి వేసిందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విధుల్లో భాగంగా ఈ ప్రమాదం చోటు చేసుకోవడం ఎంతో దురదృష్టకరమన్నారు. ఓ కేసు నిమిత్తం నిందితులను పట్టుకునేందుకు హైదరాబాద్ బయలుదేరి వెళున్న క్రమంలో, కోదాడ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో వారు తెల్లవారు జామున మృతి చెందారనే విషయం నాకు తీవ్ర బాధను కలిగించింది. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాను. వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. శాంతి భద్రతల విషయంలో అలుపెరగకుండా శ్రమిస్తున్న పోలీసులు విది నిర్వహణలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా మంత్రి ఒక ప్రకటనలో కోరారు. గాయపడిన పోలీసులకు మెరుగైన వైద్యం, వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదు కునేలా కృషి చేస్తాన న్నారు.





# మనిషి శరీరంలోని అన్ని అవయవాలలో కళ్ళు ఎంతో కీలకమైనవి

**×తన పుట్టినరోజు సందర్భంగా ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేసిన సీనియర్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ**





కర్నూలు ,జూన్ 26 (శ్రీచక్ర): మనిషికున్న అవయవాలలో కళ్ళు ఎంతో ముఖ్యమైవని, వాటి సమస్యలను నిర్లక్ష్యం చేయరాదని సీనియర్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ అన్నారు. కర్నూల్ నగరంలోని సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయం ప్రాంగణంలో ఉన్న మీడియా పాయింట్ వద్ద తన పుట్టినరోజుగురువారం సందర్భంగా ఆయన ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీనియర్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ మాట్లాడుతూ తన పుట్టినరోజు సందర్భంగా ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేయడం ఆనందంగా ఉందని చెప్పారు. సర్వేంద్రియానం నయనం ప్రధానం అన్న సూక్తిని ఆయన గుర్తు చేస్తూ మనిషి శరీరంలో కంటి యొక్క ప్రాధాన్యతను వివరించారు. మనిషి కళ్ళలో అన్ని రకాల హావ భావాలు వ్యక్తం అవుతాయని ,దీనిని బట్టి కళ్ళు ఎంత ముఖ్యమైనవో గుర్తించవచ్చు అని చెప్పారు .మనిషిలోని ఆనందంజ బాధ, కోపం రౌద్రం ఇలా అన్ని రకాల భావాలు కళ్ళలో ప్రతిబింబిస్తాయని వివరించారు. ఎంతోమంది కవులు, రచయితలు మనిషి కంటి యొక్క అందాన్ని ఎంతో అందంగా అభివర్ణించారని తెలిపారు .సమాజంలో ఎంతోమంది కంటి చూపు లేక బాధపడుతున్నారని, అలాంటి వారికి రానున్న రోజుల్లో కృత్రిమ మేధస్సు అభివృద్ధి చెందిన తర్వాత దేవుడు ఆశీస్సులతో శాస్త్రవేత్తల కృషితో కంటిచూపు లభించే అవకాశాలు రావాలని ఆయన ఆకాంక్షించారుమీ కృత్రిమ మేధస్సు అభివృద్ధి చెందిన తరువాత మనిషి మెదడులోని కంటికి సంబంధించిన ప్రాంతంలో ఒక చిప్ అమరిస్తే భవిష్యత్తులో కంటి చూపు లేని వారు కూడా ఈ ప్రపంచాన్ని చూసే అవకాశం వచ్చే అవకాశం ఉందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఆ దిశగా దేవుడి ఆశీస్సులు ,శాస్త్రవేత్తల కృషి జరగాలని ఆయన కోరుకున్నారు. సైన్స్ ఒక కులానికిజ మతానికి చెందినది కాదని అందరికీ సమానమైనది చెప్పారు. ప్రతి ఒక్కరూ సమాజంలో కులమతాలు ప్రాంతాలకు అతీతంగా ఒకరికి ఒకరు సహాయం చేసుకుని జీవించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ తమ సంపదలో ఎంతో కొంత భాగాన్ని సామాజిక సేవా కార్యక్రమాలకు వినియోగించాలని, దీనిని దృష్టిలో ఉంచుకొని తాను సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నానని చెప్పారు .ఇందులో భాగంగానే తన పుట్టినరోజు సందర్భంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టానని చెప్పారు. అలాగే ప్రతి ఒక్కరూ చెట్లు నాటడం వంటి కార్యక్రమాల ద్వారా పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని సీనియర్ గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ కోరారు

# తరగతుల విలీనాలను ఆపాలి -ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్




మంత్రాలయం , జూన్ 26,(శ్రీచక్ర) : పాఠశాల తరగతుల విలీనాలను వెంటనే ఆపాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి థామస్ అన్నారు. గురువారం మంత్రాలయం లోని ఎంపీపీ పాఠశాల నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు పాఠశాల విలీనం ఆపాలని ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జీవో నెంబర్ 102, 103,104 రద్దు చేసి పాత విధానంలోనే విద్యను కొనసాగించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు ,గ్రామీణ ప్రాంతాల్లో ఎలిమెంటరీ స్కూల్ ను విలీనం చేయడం ద్వారా విద్యా వ్యవస్థ పూర్తి స్థాయిలో నిర్వీర్యం అయ్యే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఏక ఉపాధ్యాయ పాఠశాలలతో పాటు, గ్రామీణ ప్రాంతాల్లో ఎలిమెంటరీ పాఠశాలలు కూడా నడిపే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ,అదేవిధంగా తల్లికి వందనం ఇంకా కొంతమంది తల్లుల ఖాతాలో జమ కాలేదు వాటిని కూడా త్వరగా డబ్బులు పడేటట్లు చూడాలని తహసిల్దార్ రమాదేవి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు అరుణాచారి వీరేశ్ దివాకర్ విద్యార్థులు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇంటి పైకప్పు శుభ్రంగా ఉంచుకోవాలి

**మున్సిపల్ భవనాలపై వర్షపునీరు నిలవకుండా స్పెషల్ డ్రైవ్**

**నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు**



కర్నూలు, జూన్ 26(శ్రీచక్ర): నగర ప్రజలు తమ ఇళ్ళు, భవనాల పైకప్పులను శుభ్రంగా ఉంచుకోవాలని, పైకప్పుల్లో వర్షపునీరు నిలవకుండా సజావుగా కిందికి సాగేందుకు ఎటువంటి ఆటంకాలు లేకుండా చూసుకోవాలని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు సూచించారు. గురువారం ఆయన సచివాలయ సిబ్బంది తో టెలికాన్ఫరెన్స్ ద్వారా మాటాడారు. పైకప్పుల్లో నీరు నిల్వ ఉండటం వల్ల ఆ నీరు లోపలికి వెళ్ళి ఐరన్ పాడై పెచ్చులు ఊడుతాయని, స్లాబ్ పటిష్టత దెబ్బ తింటుదన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని అన్ని మున్సిపల్, సచివాలయ, పాఠశాల, కమ్యూనిటీ భవనాలపై శుభ్రం చేసేందుకు వారం రోజులపాటు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు కమిషనర్ వెల్లడించారు. సంబంధిత సిబ్బంది పైకప్పులను శుభ్రంగా చేసి, నీరు సజావుగా, ఆటంకం లేకుండా సాగేందుకు చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు. ప్రజలు సైతం తమ ఇంటి, భవనాల పైకప్పులు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అదేవిధంగా ప్రజలు తమ ఇంటి పరిసరాల్లో పాత టైర్లు, కుండలు, ప్లాస్టిక్ బాటిల్ తదితర వాటిల్లో మురుగునీరు లేకుండా చూసుకోవాలని, తద్వారా దోమలు ప్రబలే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం వర్షాకాలం నేపథ్యంలో వర్షపునీరు వేగంగా బయటకు వెళ్ళాలనే ఉద్దేశ్యంతో ఇప్పటికే నగర పరిధిలో ప్రధాన డ్రైనేజీ కాలువల్లో పూడికతీత పనులు దాదాపు పూర్తి అయ్యాయని, మిగిలిన కొన్ని ప్రాంతాల్లో వారంలోగా పూర్తి చేస్తామన్నారు.

# గత ఆర్థిక సంవత్సరంలో రుణాల మంజూరు లో లక్ష్యాలు బాగా సాధించారని బ్యాంకర్లకు జిల్లా కలెక్టర్ అభినందన

**ఈ ఏడాది కూడా మరింత ఎక్కువగా రుణాలు చేసి బ్యాంకింగ్ వ్యవస్థపై నమ్మకాన్ని పెంచాలి**

**రుణాల మంజూరు ద్వారా ఎంఎస్ఎంఈ, రెన్యువబుల్ ఎనర్జీ రంగాల అభివృద్ధికి తోడ్పడాలి**

**కౌలు రైతులకు రుణాలు మంజూరు లో మరింత చొరవ చూపించాలి**

**అవసరంలో ఉన్న పేదల కోసం బ్యాంకర్లు సిఎస్ఆర్ ఫండ్ ను ఏర్పాటు చేయాలి**

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**






కర్నూలు, జూన్ 26 (శ్రీచక్ర): గత ఆర్థిక సంవత్సరంలో రుణాల మంజూరు లో లక్ష్యాలు బాగా సాధించారని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా బ్యాంకర్లను అభినందించారు..అదే విధంగా ఈ ఏడాది కూడా మరింత ఎక్కువగా రుణాలు చేసి బ్యాంకింగ్ వ్యవస్థపై నమ్మకాన్ని పెంచాలని కలెక్టర్ సూచించారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో బ్యాంకర్ లకు సంబంధించిన డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీ, డిస్ట్రిక్ట్ లెవెల్ రివ్యూ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు.. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గత ఆర్థిక సంవత్సరంలో దాదాపు అన్ని ప్రాధాన్యతా రంగాల్లో బ్యాంకర్లు కేటాయించిన లక్ష్యాలను సాధించారని అభినందించారు.. ఎమ్ఎస్ఎంఈ, హౌసింగ్, విద్య, స్టాండ్ అప్ ఇండియా లోన్లు ఇవ్వడంలో మాత్రం బ్యాంక్ లు వెనుకబడి ఉన్నాయని, ఈ ఏడాది ఈ రంగాలకు కూడా విరివిగా రుణాలు మంజూరు చేయాలని కలెక్టర్ బ్యాంకర్లను ఆదేశించారు..విజన్ ప్లాన్ లో భాగంగా రానున్న కాలంలో కర్నూలు జిల్లా పునరుత్పాదక శక్తికి(రెన్యువబుల్ ఎనర్జీ) కేంద్రంగా మారనుందన్నారు. ఓర్వకల్లు లో 1000 మెగా వాట్ కి సంబంధించిన సోలార్ ప్రాజెక్ట్ తో పాటు గ్రీన్ కో ద్వారా 1680 మెగా వాట్ల సామర్థ్యంతో పంప్డ్ స్టోరేజ్ హైడ్రో పవర్ ప్రాజెక్ట్ ను ఏర్పాటు చేశారన్నారు..వీటితో పాటు ఆలూరు, ఆస్పరి, పత్తికొండ ప్రాంతాల్లో పలు సోలార్, విండ్ ప్రాజెక్టులు ఏర్పాటు అవుతున్నాయన్నారు. అందువల్ల ఈ రంగంలో రుణాల మంజూరుపై శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. అలాగే జిల్లాలో పిఎం సూర్యఘర్ కింద రిజిస్ట్రేషన్ చేసుకున్న లబ్ధిదారులకు రుణాలు ఇచ్చే ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా కేంద్ర ప్రభుత్వ పథకాలైన స్టాండ్ అప్ ఇండియా, పిఎం విశ్వకర్మ యోజన రుణాల మంజూరులో నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ సూచించారు. వివిధ ప్రభుత్వ పథకాల లబ్ధిదారులకు రుణాల మంజూరు పై బ్యాంకర్లు వారంలో ఒక రోజును కేటాయించి, సమీక్షించుకోవాలన్నారు. సిసిఆర్సి కార్డు దారులకు రుణాలు ఇవ్వడంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ బ్యాంక్ అధికారులను ఆదేశించారు. రాయలసీమ పేద రైతులే కౌలు రైతులుగా ఉంటారని, రుణాలు మంజూరు చేసి వారిని ఆదుకోవాలని కలెక్టర్ సూచించారు. ఎస్ఎల్బీసీ గైడ్లైన్స్ ప్రకారం డ్రోన్ ల మంజూరుకు సంబంధించి కూడా రుణాల ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మత్స్య శాఖ అభివృద్ధి జీవీఏ లో కీలకంగా ఉందని, ఇందుకు సంబంధించి ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ లో ఎక్కువ దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, వాటిని త్వరితగతిన పరిష్కరించాలన్నారు. అదే విధంగా ముద్ర లోన్ ల దరఖాస్తు లు కూడా ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ లో ఎక్కువ పెండింగ్ లో ఉన్నాయని, వాటిని త్వరితగతిన పరిష్కరించి రుణాలు మంజూరు చేయాలని కలెక్టర్ ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ అధికారిని ఆదేశించారు....విద్యా రుణాల మంజూరు లో బ్యాంకర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.. రూరల్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ శిక్షణ కేంద్రం ద్వారా స్వయం ఉపాధి కార్యక్రమాల్లో భాగంగా శిక్షణతో పాటు ఉపాధి కల్పన కు కూడా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.. కలెక్టర్ గారి ఆదేశాల మేరకు 35 మందికి 4 వీలర్ డ్రైవింగ్ లో శిక్షణ ఇవ్వడం జరిగిందని, వీరికి ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ×సిఎస్ఆర్ ఫండ్ ఏర్పాటు చేయండిఅవసరంలో ఉన్న పేదల కోసం జిల్లాలో ఉన్న అన్ని బ్యాంకులు కలిసి కొంత మొత్తంతో సిఎస్ఆర్ ఫండ్ ను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అన్ని బ్యాంకుల నుండి సిఎస్ఆర్ కింద కొంత మొత్తం జమ చేసి, లీడ్ బ్యాంక్ మేనేజర్ ఆధ్వర్యంలో ఫిక్స్ డ్ డిపాజిట్ ఏర్పాటు చేసి, ఆ మొత్తం మీద వచ్చే వడ్డీతో నిజంగా డబ్బు అవసరం ఉన్నటువంటి రైతులకు, పేద ప్రజలకు సాయం చేయడానికి అవకాశం ఉంటుందని, వచ్చే సమావేశం నాటికి ఈ దిశగా చర్యలు ఉండాలని కలెక్టర్ ఎల్డిఎం ను ఆదేశించారు.×2025-26 వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యం రూ.17402.86 కోట్లు2025-26 వార్షిక రుణ ప్రణాళిక ను కలెక్టర్ ఆవిష్కరించారు.. ఈ ఏడాది లక్ష్యం రూ.17402.86 కోట్లు అని, ఇది గత సంవత్సరం ×2024-25)తో పోల్చుకుంటే 15.49 శాతం ఎక్కువగా ఉందని కలెక్టర్ తెలిపారు. ఈ సంవత్సరానికి నిర్దేశించిన ముఖ్యమైన రంగాల వారీగా రుణ లక్ష్యాలను కలెక్టర్ వివరిస్తూ,మొత్తం వ్యవసాయ రుణాలు రూ.6162.06 కోట్లు కాగా, అందులో ఖరీఫ్ వ్యవసాయ రుణాలు రూ.3635.62 కోట్లు, రబీ వ్యవసాయ రుణాలు: రూ.2526.44 కోట్లు అన్నారు .. వ్యవసాయ కాలరుణాలు: రూ.2202.54 కోట్లు, వ్యవసాయ మౌలిక సదుపాయాలు: రూ. 39.24 కోట్లు, వ్యవసాయ అనుబంధ కార్యకలాపాలు: రూ. 560.38 కోట్లు, మొత్తం వ్యవసాయ రంగానికి రుణ లక్ష్యం రూ. 8964.22 కోట్లు అని ఇది మొత్తం రుణ లక్ష్యంలో 51.51% గా ఉందన్నారు. ఇతర రంగాల కేటాయింపుల్లో భాగంగా మైక్రో, చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమలు రూ.3570.63 కోట్లు, ఇది 20.52% గా ఉందన్నారు.. విద్య రుణాలు: రూ.80.26 కోట్లు, ఇది 0.46% గా ఉందన్నారు.. హౌసింగ్ రుణాలు: రూ.200.81 కోట్లు, ఇది 1.15% గా ఉందన్నారు.. సామాజిక మౌలిక సదుపాయాలు: రూ. 3.16 కోట్లు, ఇది 0.02% గా ఉందన్నారు.. పునరుత్పాదక శక్తి: రూ.94.33 కోట్లు, ఇది 0.54% గా ఉందన్నారు.. ఇతర రంగాలు: రూ.688.31 కోట్లు, ఇది 3.96% గా ఉందన్నారు.. మొత్తం ప్రాధాన్యత రంగాల రుణాల లక్ష్యం: రూ. 13601.72 కోట్లు, ఇది మొత్తం రుణ లక్ష్యంలో 78.17% గా ఉంది. ప్రా ధాన్యత లేని రంగాల రుణాల లక్ష్యం: రూ.3801.14 కోట్లు, ఇది 21.83% గా ఉందన్నారు. గత సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా సమష్టిగా పనిచేసి నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ బ్యాంకర్ లకు సూచించారు. ఎల్ డి ఎమ్ రామచంద్ర రావు జిల్లాలో గత ఏడాది బ్యాంకర్లు సాధించిన లక్ష్యాలను గురించి వివరించారు.. సమావేశంలో కెనరా బ్యాంక్ రీజినల్ మేనేజర్ సుశాంత్ కుమార్, నాబార్డ్ డిడిఎమ్ సుబ్బారెడ్డి, మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి, మెప్మా పిడి నాగ శివ లీల, ఎస్సీ ఎస్టీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ రాజామహేంద్రనాథ్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు..

# యువత మత్తుపదార్థాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**న్యాయమూర్తి బి.లీలా వెంకట శేషాద్రి**






కర్నూల్ లీగల్, జూన్ 26(శ్రీచక్ర): యువత, విద్యార్థులు మత్తుపదార్ధాల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి బి.లీలా వెంకట శేషాద్రి అన్నారు. గురువారం పెంచికలపాడులోని విశ్వ భారతి మెడికల్ కాలేజీలో అంతర్జాతీయ మదకద్రవ్యా దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సదస్సుకు ముఖ్య అతిథులుగా న్యాయమూర్తి బి.లీలా వెంకట శేషాద్రి, శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ వెంకట హరినాథ్ హాజరయ్యారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగాన్ని నిర్మూలించాలని, తద్వారా మనదేశ సమగ్రాభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ కృష్ణ నాయక్, ప్యారా లీగల్ వాలంటీర్ శ్రీనివాసరావు, కాలేజీ ప్రొఫెసర్లు డాక్టర్లు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రపంచ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ అవగాహన ర్యాలీ

మంత్రాలయం, జూన్ 26,(శ్రీచక్ర) : ప్రపంచ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని దృష్టిలో ఉంచుకుని పోలీస్ స్టేషన్ నుండిపుర వీధుల గుండా ప్రయాణిస్తూ రాఘవేంద్ర స్వామి సర్కిల్ వరకు అవగాహన ర్యాలీని నిర్వహించారు. అధికారులు,విద్యార్థులు మరియు సిబ్బంది, అకల్ డ్రగ్ డి-అడిక్షన్ సెంటర్ రోగులు,అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి ఇంచార్జ్ ఎన్ రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ, యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడటం వలన సమాజానికి తీవ్ర నష్టం కలిగిస్తుందని ఇది ఆందోళన కలిగించే విషయమని,ఒకప్పుడు పెద్దపెద్ద నగరాలకే పరిమితమైన ఈ మాదకద్రవ్యాలు ఇప్పుడు పట్టణాలకు,గ్రామాలకు పాకింది. ధూమపానం,మద్యపానం తో సరదాగా మొదలయ్యి ఈ అలవాటు మాదకద్రవ్యాల దాకా విస్తరిస్తుందని దీనిని పూర్తిగా అరికట్టాలన్నారు. విద్యార్థులలో అవగాహన పెంచేందుకే ఈ ర్యాలీని చేపట్టామని తెలిపారు. కార్యక్రమంలో సీఐ రామాంజులు, ఎస్సై శివాంజల్, టిడిపి నాయకులు వరదరాజులు, అశోక్ రెడ్డి, డీసీ తిమ్మప్ప బాయి




గద్ద రాఘవన్న, టీడీపీ నాయకులు, అధికారులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతిభను కనబరిస్తేనే గుర్తింపు

**తయారు చేసే ప్రతి వస్తువు చూపర్లను ఆకట్టుకోవాలి**
**మంచి డిజైన్లతో తయారు చేసే విధానాన్ని నేర్చుకోవాలి**
**ప్రభుత్వ సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలి**
**మున్సిపల్ కమిషనర్ రాజు**






రామచంద్రపురం , జూన్ 26( శ్రీచక్ర)శిక్షణ కాలంలో మీ యొక్క ప్రతిభను కనబరిస్తే గుర్తింపు అనేది దానంతట అదే వస్తుందని రామచంద్రపురం మున్సిపల్ కమిషనర్ కె.విఆర్ రాజు అన్నారు. ఈ మేరకు రామచంద్రపురం ఆర్డీవో కార్యాలయంలో గత కొద్దికాలం గా నిర్వహిస్తున్న కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా శిక్షణ కేంద్రాన్ని పరిశీలించి , అటెంన్స్ రికార్డ్స్ పరిశీలించారు. కొంతసేపు శిక్షణాకారులతో ముచ్చటించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఇక్కడ శిక్షణ పొందిన వారంతా మీరు తయారు చేసే ప్రతి వస్తవనీ కొన్ని లక్షల ఖరీదైన మిసన్లు మీద తయారుచేసేరు అనేటువంటి భావన చూసేవారికి కలగాలని , ముఖ్యంగా రెడీమేడ్ వస్తువుల్ని పోలి ఉండేవిదంగా చూపరులను ఆకట్టుకోవాలన్నారు.మీకు ఎవరైనా మెటీరియల్ ఇస్తే దాన్ని మంచి డిజైన్లతో తీర్చిదిద్దేందుకు ప్రయత్నించాలన్నారు. అలాగే తక్కువ పెట్టుబడితో తయారుచేసినప్పటికీ ఎక్కువ పెట్టుపడితో తయారు చేసినట్లుగా చూపరులకు కనిపించే విధంగా ప్రతి వస్తువుని తయారు చేసుకోవాలని ఆయన సూచించారు. ప్రభుత్వం మహిళల కోసం ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అదేవిధంగా భవిష్యత్తులో మరిన్ని శిక్షణ కేంద్రాలు కూడా ప్రభుత్వం చేపట్టే ఆలోచనలో ఉందని కమిషనర్ పేర్కొన్నారు.ఆవిదానాన్ని ఇక్కడ శిక్షణాకాలంలో నేర్చుకుని ఆర్థిక స్వాలంబన దిశగా పయనించాలని మున్సిపల్ కమిషనర్ రాజు కుట్టు శిక్షణాదారులకు సూచించారు. ఇక్కడ సెంటర్లో ఉదయం ,సాయంత్రం రెండు విడతలుగా సుమారు 85 మంది మహిళలకు కుట్టు శిక్షణ ఇస్తున్నట్లు ట్రైనర్ లీలా స్వర్ణలత తెలియజేశారు.ఈకార్యక్రమంలో మున్సిపల్ ఆఫీసర్ బి.శ్రీనివాస్,ట్రైనర్లు కే.లీలా స్వర్ణలత , రమాదేవి,ఆపరేటర్ తోట అనిత,తదితరులు పాల్గొన్నారు.

# డొక్కా సీతమ్మ భోజన పథకాన్ని పరిశీలించిన బిజెపి శ్రేణులు

**సంతృప్తి వ్యక్తం చేసిన మండల అధ్యక్షులు శివాజీ**



కాజులూరు, జూన్ 26( శ్రీచక్ర)రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలు తీరు సంతృప్తికరంగా ఉందని మండల బిజెపి అధ్యక్షులు పుణ్యమంతుల శివాజీ ఈ మేరకు గురువారం ఆయన మంజూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భోజనాన్ని సరుకులను పరిశీలించారు. ఈ సందర్భంగా అని మాట్లాడుతూ ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కూటమి ప్రభుత్వం ఏర్పడగానే మధ్యాహ్నబడి భోజన పథకాన్ని , డొక్కా సీతమ్మ మధ్యాహ్నం బడి భోజనంగా నామకరణం చేసి ప్రవేశపెట్టిన పథకం, పిల్లలకెంతో ఆనందాన్ని ఇస్తుందన్నారు, నాణ్యమైన బియ్యం, అందజేస్తూ,వంటకు అన్ని సరుకులు, అందించి వండే విధానాల్లో పలు మార్పులు వచ్చాయని, స్కూల్ విద్యార్థిని విద్యార్థులు ఎంతో బాగున్నాయని ఆనందం వ్యక్తం చేశారు, మంజేరు గ్రామంలో ప్రధానమంత్రి 11ఏళ్ల పాలన, అమృతకాలం, సేవ సుపరిపాలన, కార్యక్రమాల్లో భాగంగా, ఈరోజు మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు, ఈ కార్యక్రమంలో పిఠాపురం జనసేన నాయకులు పిఎస్ఎన్ మూర్తి ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


**నర్సాపురం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పోస్టుమార్టం విధులు నిర్వహిస్తున్న ఇద్దరు ఉద్యోగులపై సస్పెన్షన్. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

భీమవరం జూన్ 26 (శ్రీ చక్ర)ఏప్రిల్ 16వ తేదీన మొగల్తూరు ప్రాంతంలో ఉపాధి కూలీల మీదకు వ్యాన్ దూసుకు వెళ్ళిన ప్రమాదంలో జి.గంగాభవాని(50), కె.పావని (47) ప్రమాద ప్రాంతంలో మృతి చెందడం జరిగింది. మృతదేహాలను నరసాపురం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించడం జరిగింది. పోస్టుమార్టం సమయంలో పోస్టుమార్టం చేయడానికి రూ.3 వేలు సొమ్ము తీసుకున్నారని మృతుల బంధువులు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయడంతో దీనిపై కలెక్టర్ విచారణకు ఆదేశించారు. విచారణలో అవినీతి ఆరోపణలు రుజువు కావడంతో పోస్టుమార్టం అసిస్టెంట్ డి.వెంకటేశ్వరరావు (ఔట్సోర్సింగ్) ఉద్యోగిని ఉద్యోగం నుండి తొలగిస్తూ జనరల్ డ్యూటీ అటెండర్ గా పనిచేస్తున్న కె.ఉదయ బాబును సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఉత్తర్వులు జారీ చేశారు.....



# తరచూ ప్రమాదాలు పట్టించుకోరా–ఆదమరిస్తే అంతే...!

**ప్రాణాలు పోతే గాని సమస్య పరిష్కారం కాదా**
**కోటిపల్లి -కాకినాడ రహదారిపై కల్వర్టుకు రంధ్రం**
**తరచూ తృటిలో తప్పుతున్న ప్రమాదాలు**
**చోద్యం చూస్తోన్న అదికారులు ఆందోళలో రహదారి చోదకులు**
**తూములు స్థానంలో పక్కా డ్రైన్ నిర్మించాలి**







కాజులూరు, జూన్ 26(శ్రీచక్ర) కోటిపల్లి -కాకినాడ రహదారిపై గొల్లపాలెంవద్ద ఒక చోట కల్వర్టుకు పడిన రంధ్రం కారణంగా రహదారులు చోదకులు ఆదమరచి ప్రయిణిస్తే ఇంకా అంతే సంగతులు అన్నట్లుగా రహదారి చోదకుల పట్ల నిత్య కృత్యంగా మారుతోంది. తరచూ ఇక్కడ ప్రమాదాలు జరుగుతున్నా అదికారులు మాత్రం తమ కెందుకులే అంటూ వ్యవహరించడం రహదారి చోదకులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రాణాలు పోతే కని పట్టించుకోరా? అని వాహన చోధకులు విమర్శలు గుప్పిస్తున్నారు.వివరాల్లోకి వెళితే కాజులూరు మండలం గొల్లపాలెం పంచాయతీ పరిధిలోగల కోటిపల్లి -కాకినాడ రహదారిపై ధనలక్ష్మిపేట, ఇందిరమ్మ కాలనీ వాసులకు చెందిన పరిసర ప్రాంతాల్లో మురుగు నీరు పారేందు ఇక్కడ రహదారికీ అవతలివైపుకు వెళ్ళే డ్రైనేజీ తూముకి రంధ్రం పడి ఈరహదారిపై గుంత ఎర్పడింది. దీని కారణంగా ఇక్కడ కోటిపల్లి–కాకినాడ ప్రధాన రహదారిపై ఇటీవల నూతనంగా నిర్మించిన తిరుమల ఫంక్షన్ హాల్ సమీపంలో ఉన్న కల్వర్టుకు అమర్చిన సిమెంటు తూముకు రంధ్రం పడిన నేపథ్యంలో రహదారిపై భారీ గొయ్యి ఏర్పడి వాహన చోదకులు లకు నిత్యం ప్రాణ భయంతో వాహనచోదకులు వెళుతున్నారు. తెలియనివారైతే అకస్మాత్తుగా ఒక్కొక్కసారి ప్రమాదాలకు గురై తృటిలో తప్పించుకుంకని బయటపడుతున్న సంఘటనలు కోకొల్లలు వారానికి సుమారు పదిమంది ఈప్రాంతంలో ప్రమాదాలు గురవుతున్నా సమస్య పరిష్కారం కావడం లేదు. సుమారు 15 సంవత్సరాల క్రితం ఈ ప్రాంతంలో రహదారిపై ఉన్న తూములకు రంధ్రం పడినా అధికారులు మాత్రం నేటికీ శాశ్వత పరిష్కారం చూపించకపోవడం దురదృష్టకరమే. గత వైసిపి హయాంలో ఇక్కడ సమస్యపై నేతల సహాయంతో దృష్టి పెట్టిన అధికారులు అప్పట్లో 38 లక్షల రూపాయలు నిధులతో ఇక్కడ కల్వర్టు నిర్మించేందుకు ఉపక్రమించారు. కానీ అనివార్య కారణాలవతో మళ్ళీ సమస్య సమస్యగా మిగిలిపోయింది. వాస్తవానికి గ్రామ పంచాయతీ పరిదిలో ధనలక్ష్మి పేట, ఇందిరమ్మ కాలనీ,పలు వీధుల నుంచి వచ్చే వర్షం, మురుగు నీరు కల్వర్టు ద్వారా బయటకు వెళ్లేలా ఇక్కడ ఏర్పాటు చేసిన తూము వద్ద ఏర్పడిన రంధ్రం తో ఆర్ అండ్ బి అధికారులు అయితే రహదారులు మరమ్మతులు చేసే పనుల్లో భాగంగా రంధ్రాన్ని గ్రావెల్ తోనా మరో విధంగాన మూసి తమ పనులను చేసుకుంటూ వెళ్తున్నారు. అలాగే పైనుంచి వచ్చే మురుగునీరు దిగకపోవడం రైతులకు శివారు ప్రాంతం కావడంతో ఇక్కడ మీరు బయటకు వెళ్లే మార్గం లేక నీరు నిలిచిపోవడంతో ప్రతిసారి మూసుకుని పోయిన తూము నుండి మట్టిని తీయడంతో యధా ప్రకారం మళ్లీ ప్రధాన రహదారిపై రంధ్రం పడటం పరిపాటిగా మారింది . ఇక్కడ నుండి మురుగు నీరు ఎండి పేట మీదుగా రాజు ట్రైన్ లోకి వెళుతుంది. దీంతో ఏళ్ల తరబడి ఇక్కడ సమస్యకు శాశ్వత పరిష్కారం మాత్రం లభిండంలేదు తాత్కాలిక మరమత్తులకే పరిమితమై, ప్రజల సమస్యలు మాత్రం పరిష్కారమయ్యే మార్గం కనిపించడంలేదు. దీనిపై ప్రభుత్వ యంత్రాంగం మాత్రం స్పందించకపోవడంతో కొద్దిపాటి వర్షానికే తూము ఎగబడి కాలనీలు నీట మునిగిపోతున్నాయి. గొయ్యి ప్రదాన రహదారిపై ఉండటంతో వాహనదారులు నిత్యం ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికే పలుమార్లు వాహనదారులు గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్సలు పోందిన సంఘటనలు ఎక్కువగానే ఉన్నాయి. అధికారులకు ఎన్ని సార్లు విన్నవించినా స్పందన లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రహదారిలో ఏర్పడిన గోతిని పరిగణంలో తీసుకుని ఎక్కడ శాశ్వతంగా పక్కా కల్వర్టు నిర్మించాలని గ్రామస్తులతో పాటు వాహన చోదకులు కోరుకుంటున్నారు. సమస్య శాశ్వతం పరిష్కారానికి ఆర్ అండ్ బి, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు పరస్పర సమన్వయం లేకుండా పనిచేయడమేనా కారణంగానే నిర్లక్ష్యంతో వ్యవహరిస్తున్నారని స్థానికుల ఆరోపిస్తున్నారు

# డ్రగ్స్ రహిత సమాజమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**శాంతి ఆర్థిక భద్రతకు డ్రగ్స్ అవరోధం**
**మాదకద్రవ్యాలు లేని సమాజాన్ని నిర్మిద్దాం**
**యువత అప్రమత్తంగా ఉండాలి మంత్రి సుభాష్**






రామచంద్రపురం, జూన్ 26( శ్రీచక్ర)మాదకద్రవ్యాలు లేని సమాజానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినం సందర్భంగా రామచంద్రపురంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అవగాహన ర్యాలీను మంత్రి సుభాష్ జెండా ఊపి ప్రారంభించారు.తొలుత విద్యార్థులు,యువతతో డ్రగ్స్ కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ కుటుంబ వ్యవస్థను చిన్నాభిన్నం చేసే మాదకద్రవ్యాలు పట్ల విద్యార్థులు,యువత, ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. రాష్ట్రంలో డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రత్యేక మంత్రుల కమిటీ నిత్యం పర్యవేక్షణ చేస్తుందని, డ్రోన్లు జిపిఎస్ ట్రాకింగ్, బ్లాక్ చైన్ టెక్నాలజీ ఆధారిత సీసీ టీవీలు, సాంకేతిక పరిజ్ఞానంతో గంజాయి నియంత్రణకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని అన్నారు. గంజాయి సాగు, రవాణా, వినియోగంపై గిరిజన ప్రాంతాల్లో ప్రత్యేక సదస్సులు ఏర్పాటు చేసి వారికి అవగాహన కలిగిస్తుందన్నారు. ప్రభుత్వం తీసుకుంటున్న కఠిన చర్యల వల్ల గంజాయి సాగు 1100 ఎకరాల నుండి 100 ఎకరాలకు చేరుకుందన్నారు. గంజాయి సాగు లేని రాష్ట్రంగా తీర్చి దిద్దేందుకు కృషి చేస్తామన్నారు. యువతలో డ్రగ్స్ వినియోగం, లిక్కర్ వినియోగం వంటివి ఎక్కువయ్యాని యువత బంగారు భవిష్యత్తుకు ఆటంకం కలిగించే ఇలాంటి వ్యసనాలు పట్ల విద్యార్థులకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అవగాహన కల్పించాలని కోరారు. మాదకద్రవ్యాలు తీసుకోవడం, మద్యపానం సేవించి డ్రైవింగ్ చేయడం వల్ల అనేక రోడ్డు ప్రమాదాలు జరిగి ఎన్నో కుటుంబాలు కష్టాలు పాలవుతున్నారు. దేశం నుంచి గంజాయి వంటి మత్తు పదార్థాలను సమూలంగా తరిమివేసినప్పుడే దేశాభివృద్ధి జరుగుతుందన్నారు. గత వైసిపి పాలనలో గంజాయి సాగు విచ్చలవిడిగా సాగిందని ధ్వజమెత్తారు. గంజాయికు బానిసగా మారి పోలీసులపై తిరగబడే వారికి పరామర్శలు, పలకరింపులు పేరిట ప్రోత్సాహం కలిగించే చర్యలను వైసీపీ నేత జగన్మోహన్ రెడ్డి ఇకనైనా మానుకోవాలని ఆక్షేపించారు. అనంతరం ర్యాలీ ఆర్డీవో కార్యాలయం నుంచి ప్రారంభమై మెయిన్ రోడ్డు మీదుగా రాజగోపాల్ సెంటర్ కి చేరుకొని అక్కడ మానవహారంగా ఏర్పడి డ్రగ్స్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజు, సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటనారాయణ, ఎస్ఐ లు నాగేశ్వరరావు, లక్ష్మణ్, భుజంగరావు, ఎక్సైజ్ సీఐ, పలువురు అధికారులు, కూటమి పార్టీ నాయకులు వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు, యువత తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులకు వికలాంగులకు ఇంటికి రేషన్ సరుకులు

**జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి**





భీమవరం జూలై 26( శ్రీ చక్ర )ప్రభుత్వ ఆదేశాల మేరకు 60 సంవత్సరములు పైబడిన వృద్ధులు, వికలాంగులు, మంచంపై ఉన్న వారికి జూన్ 26వ తేదీ నుండి ఇంటికి రేషన్ సరుకులు అందజేస్తున్నామని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ ప్రక్రియలో భాగంగాగురువారం పాలకోడేరు మండలం గరగపర్రు గ్రామం షాపు నెంబర్ 43 సంబంధించిన నిత్యవసర సరుకులను కార్డుదారుల ఇంటికి వెళ్లి జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలు మేరకు 60 సంవత్సరాల పైబడిన వృద్ధులు వికలాంగులు మంచం పై పడి ఉన్న వారికి చౌక దుకాణాల ద్వారా నిత్యవసర సరుకులు ఇంటికి తీసుకుని వెళ్లి అందజేయడం జరుగుతుందని అన్నారు. ప్రతి నెల ఆఖరి ఐదు రోజుల్లో ఖచ్చితమైన తూకంతో సరుకులను ఇంటికి తీసుకుని వెళ్లి అందజేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టీ రాహుల్ కుమార్ రెడ్డి రేషన్ షాపు డీలర్ లను ఆదేశించారు.ఈ సందర్భంలో పాలకోడేరు తహసిల్దార్ ఎన్.భారత రాజ్యలక్ష్మి, ఏఎస్ఓ ఎం.రవిశంకర్, సిఎస్ డిటి శేషయ్య, ఆర్ ఐ, తదితరులు ఉన్నారు.

# గంజాయి మాదకద్రవ్యాలపై అవగాహన ర్యాలీ




జీ [redacted] కలంలోని గు [redacted]

మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా గంజాయి మాదకద్రవ్యాల మత్తు పదార్థాలకు ప్రతి ఒక్కరూ దూరంగా ఉండాలని యువత చెడు వ్యసనాలకు బానిస కావద్దని నినాదాలు చేస్తూ ర్యాలీ చేశారు . మరియు డ్రగ్స్ సేవించినా నాటు సారా తయారుచేసిన విక్రయించినా 1972 మరియు 144 46 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం తెలియజేయాల న్నారు.ఈ కార్యక్రమంలో సిఐ .ఎంపీడీవో. తహసిల్దార్ .పలు శాఖల అధికారులు కూటమి నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# గ్రామాల అభివృద్ధే కూటమి ప్రభుత్వ తొలి ప్రాధాన్యత

**రూ.30.8 లక్షలతో నిర్మించిన సిసి రోడ్లు ప్రారంభించిన మంత్రి సుభాష్**




కాజులూరు, జూన్ 26(శ్రీచక్ర)గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, దశలవారీగా మౌలిక సదుపాయాల కల్పన జరుగుతుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. కాజులూరు మండల కేంద్రమైన కాజులూరు గ్రామంలో రూ.30.8 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్డులను మంత్రి సుభాష్ గురువారం ప్రారంభించారు. గ్రామంలో నాలుగు ప్రాంతాల్లో నిర్మించిన ఈ రోడ్లను కూటమి నాయకులు, అధికారులు, గ్రామ ప్రజల సమక్షంలో మంత్రి సుభాష్ లాంఛనంగా ప్రారంభించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం( ఎం జి ఎన్ ఆర్ ఈ జి ఏ ) నిధులు వెచ్చించి ఈ సీసీ రోడ్లను నిర్మిం చారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ప్రాధాన్యత క్రమంలో గ్రామాల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఇదే గ్రామంలో మరికొన్ని అభివృద్ధి పనులు రూ.19 లక్షలతో పూర్తికావస్తున్నాయని, త్వరలోనే వాటిని కూడా ప్రారంభిస్తామన్నారు. ప్రజల మౌలిక సదుపాయాల కల్పనకే తమ ప్రభుత్వం తొలి ప్రాధాన్యత అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు యాళ్ళ కృష్ణారావు, అన్యం శ్రీరామచంద్రమూర్తి,సలాదివీరబాబు,ఎంపీడీవో రాంబాబు, తహసిల్దార్రవీంద్రనాథ్ ఠాగూర్, పంచాయతీరాజ్ జేఈ శేఖర్, ఏపీవో, సచివాలయ సిబ్బంది, కూటమి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



శ్రీచక్ర
SREECHAKRA TELUGU DAILY
శుక్రవారం జూన్ 27 2025

# డ్రగ్స్ మహమ్మారిని సమూలంగా నిర్మూలిద్దాం

## ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పిలుపుసత్యవేడులో డ్రగ్స్ – మారక ద్రవ్యాలు నివారణ దినోత్సవ ర్యాలీ




సత్యవేడు,జూన్ 26(శ్రీచక్ర):మానవ సమాజానికి హాని కలిగించే డ్రగ్స్ మహమ్మారిని సమూలంగా నిర్మూలిద్దామని ఎమ్మెల్యే కోనేటి ఆది మూలం పిలుపునిచ్చారు.గురువారం అంతర్జాతీయ డ్రగ్స్ – మారక ద్రవ్యాలు అక్రమ రవాణా నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సత్యవేడు లో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సమక్షంలో భారీ ర్యాలీ నిర్వహించి ప్రజలకు డ్రగ్స్ వల్ల కలిగే హాని పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ డ్రగ్స్, మారక ద్రవ్యాలు వినియోగించడం వల్ల ప్రాణాంతక వ్యాధులకు గురై కుటుంబాలు నాశనమైతున్నాయన్నారు.వీటితో పాటు డ్రగ్స్ వినియోగించే వ్యక్తులు సమాజంలో క్రూరంగా ప్రవర్తించి నేరాలు – ఘోరాలు ఎక్కవైయ్యే పరిస్థితి తలెత్తుతుందన్నారు.ఇన్ని విధాలుగా మానవాళికి హానిని కలిగించే డ్రగ్స్,మారక ద్రవ్యాలు అక్రమ రవాణా,వాటి వినియోగం సమూలంగా నిర్మూలించాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని ఎమ్మెల్యే ఆదిమూలం పేర్కొన్నారు.అధికారులు,ప్రజా ప్రతినిధులు, ప్రజలు సమైఖ్యంగా కృషి చేస్తే ఈ డ్రగ్స్ మహమ్మారిని తప్పక తరిమికొట్టవచ్చని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.అనంతరం ప్రజలకు అవగాహన కల్పించే విధంగా ప్లకార్డులు, బ్యానర్లు చేతబూని,విద్యార్థులు, మహిళా సంఘాలు,ప్రజా ప్రతినిధులు,వివిధ శాఖల అధికారులతో కలిసి సత్యవేడు పట్టణంలో భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు,ప్రజాప్రతినిధులు,కూటమి పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చేనేత లకు స్మాల్ క్లస్టర్ డెవలప్మెంట్ ప్రోగ్రాం అవగాహన సదస్సునారాయణ



వనం,జూన్ 26(శ్రీచక్ర):నారాయణవనం స్మాల్ క్లస్టర్ డెవలెప్మెంట్ ప్రోగ్రాం అవగాహన సదస్సు కార్యక్రమంలో చేనేత కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు.నారాయణవనంలో చేనేత కార్మికులకు పూర్వ వైభవం తీసుకుని రావడానికి కూటం ప్రభుత్వం చేస్తుందని కృషి చేస్తుందని, అంది వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని చేనేత కార్మికులు అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ముద్ర యోజన పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో తిరుపతి చేనేత ఏ డి రమేష్,ఏడిఓలు కిరణ్ కుమారి, పృథ్వి, లిడ్ క్యాప్ చైర్మన్ ఏకాంబరం, డీవీఎంసీ మెంబెర్ చేనేత నాయకుడు గుత్తి త్యాగరాజు,మాజీ ఏంపిపి గోవిందస్వామి,సింగల్ విండో ప్రెసిడెంట్ ఊరప్పన్, మాజీ వైస్ ఎంపీపీ సుబ్రహ్మణ్యం, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కనిపించని కోనసీమ లీడర్లు...

కాకినాడ, జూన్ 26, అమలాపురం ఎమ్మెల్యేగా గెలిచి వైసీపీ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన విశ్వరూప్..అప్పుడు కీలకంగా వ్యవహరించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి మాత్రం ఆయన పార్టీ యాక్టివిటీకి దూరంగా ఉంటున్నారట. ప్రజా సమస్యల మాట అటు ఉంచితే క్యాడర్ కష్టసుఖాలను కూడా పట్టించుకోవడం లేదట. ఇదే జిల్లా నుంచి అప్పట్లో వైసీపీ జిల్లా అధ్యక్షుడిగా చేసిన అప్పటి ముమ్మిడివరం మాజీ ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్ కుమార్ ప్రస్తుతం సైలెంట్‌గా ఉంటూ ఎక్కడా కనిపించడం లేదు. పార్టీ కార్యక్రమాలను కూడా గాలికి వదిలేయడంతో ముమ్మిడివరం నియోజకవర్గంలో వైసీపీ యాక్టివిటీ లేకుండా పోయిందటఇక వైసీపీ రాజ్యసభ సభ్యునిగా కొనసాగుతున్న రామచంద్రపురానికి చెందిన పిల్లి సుభాష్ చంద్రబోస్.. గత ఎన్నికల్లో తన తనయుడు పిల్లి సూర్య ప్రకాశ్‌కు టికెట్ ఇప్పించుకుని గెలుపు కోసం తీవ్రంగా శ్రమించారు. కానీ కూటమి గాలికి ఓటమి తప్పలేదు. ఎంపీ బోస్ మాత్రం రామచంద్రపురం నియోజవర్గంలో పార్టీ కార్యక్రమంలో నేనున్నానని చెప్పుకునే విధంగా తన కొడుకుతో పాటు కనిపిస్తున్నారు. కేవలం నియోజకవర్గానికి మాత్రమే పరిమితమయ్యారు. ఇక ఇదే జిల్లా నుంచి ఎమ్మెల్సీగా అవకాశం దక్కించుకున్న మరొక నేత తోట త్రిమూర్తులు. మండపేట నియోజవర్గం నుంచి ఎన్నికల్లో పోటీ చేసి ఓడిన ఆయన ఏడాదిగా తన నియోజకవర్గం వరకు అరకొరగా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారట. అయితే తోట త్రిమూర్తులు పెద్దగా యాక్టీవ్‌గా కనిపించడం లేదని క్యాడర్ అసంతృప్తిగా ఉన్నారట.గత ప్రభుత్వంలో ప్రభుత్వ విప్‌గా చేసి ఇప్పుడు అంబేద్కర్ కోనసీమ జిల్లా వైసీపీ జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు కొత్తపేట మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి. ఇటీవల కాలంలో జిల్లా అధ్యక్షుడిగా పదవి ఇచ్చినప్పటికీ అది హోదాగానే ఫీల్ అవుతున్నారట ఆయన. పార్టీ కార్యక్రమాలు కానీ..ప్రజా సమస్యలపై పోరులో దూకుడు చూపించడం లేదంటున్నారు క్యాడర్.ఇక పి.గన్నవరం, రాజోలు నియోజకవర్గం వైసీపీ పరిస్థితి చెప్పనవసరమే లేదు. అసలు ఆ లీడర్లు ఎక్కడున్నారో కూడా ఎవరికీ తెలియదు. నేతలు ఎవరికి వారు బిజీ అయిపోవడంతో అంబేద్కర్ కోనసీమ జిల్లాలో వైసీపీ క్యాడర్ పరిస్థితి అగమ్యగోచరంగా ఉందట. కార్యకర్తలకు భరోసా ఇచ్చే నేత లేకపోవడంతో కార్యకర్తలు అయోమయంలో ఉన్నారట.

# జాయింట్ ఎల్.పి.ఎంలు సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలి

## జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి





భీమవరం జూన్ 26 శ్రీ చక్ర.గురువారం పాలకోడేరు మండలం గరగపర్రు గ్రామంలో జాయింట్ ఎల్.పి.ఎంలు పట్టాదారులుగా నమోదైన భూములను జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి క్షేత్రస్థాయిలో సంబంధిత అధికారులు, రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో జాయింట్ ఎల్.పి.ఎంలు ఎన్ని ఉన్నాయి, వాటి మీద తీసుకున్న చర్యలు గురించి సంబంధిత అధికారులను వివరాల అడిగి తెలుసుకున్నారు. గరగపర్రు గ్రామంలో 439 జాయింట్ ఎ.ఎల్.పి.ఎంలు ఉన్నాయని జిల్లా జాయింట్ కలెక్టర్ కు వివరించగా గ్రామంలో వారానికి రెండు రోజులు ప్రత్యేక క్యాంపులను నిర్వహించి సమస్యలను పరిష్కరించి అర్హులైన వారికి అమ్మ ఒడి, అన్నదాత సుఖీభవ, ప్రభుత్వ పథకాలకు ఇబ్బంది లేకుండా సబ్ డివిజన్ చేయించాలని అన్నారు. జాయింట్ ఎల్ పి ఎం లు కారణంగా పడుతున్న ఇబ్బందులను జాయింట్ కలెక్టర్ కు రైతులు వివరించగా జాయింట్ ఎల్ పి ఎం లు వలన ఎవరికైతే ఇబ్బందులు ఉన్నాయో ప్రభుత్వ పథకాలకు దూరం అవుతున్నారో వారి సమస్యలపై దృష్టి సారించడం జరుగుతుందని అన్నారు. జాయింట్ పట్టాదారులుగా నమోదైన భూ యజమానులు వారి భూములు విభజన చేసేందుకు నామమాత్రపు దరఖాస్తు రుసుము రూ.50/- లను గ్రామ సచివాలయాల్లో చెల్లించాలన్నారు. ఈ సందర్భంగా గరగపర్రు గ్రామ సచివాలయమును సందర్శించే రికార్డులను పరిశీలించారు. జాయింట్ ఎల్.పి.ఎం లు సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకొని పెండింగులో ఉన్న సమస్యలను పరిష్కరించి తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ వంటి పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందేలా చూసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి, గ్రామ సెక్రటరీ, వీఆర్వో, ఆర్ ఐ, సర్వే అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంలో జిల్లా సర్వే ఇన్చార్జి అధికారి కె.శ్రీనివాసరావు, డివిజనల్ సర్వే అధికారి మల్లికార్జునరావు, మండల సర్వే సి.హెచ్ శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

# డ్రగ్స్ రహిత జిల్లా కోసం కృషి చేద్దాం జిల్లా కలెక్టర్ మత్తు మానండి.. జీవితాన్ని గెలవండి

## జిల్లా కలెక్టర్ సమాజంలో నుంచి డ్రగ్స్ అనే మహమ్మారి లేకుండా కృషి చేస్తాం: ఎస్పీ హర్షవర్ధన రాజు



తిరుపతి,జూన్ 26(శ్రీచక్ర): డ్రగ్స్ రహిత జిల్లా కోసం మనమందరం కృషి చేద్దాం అని జిల్లా కలెక్టర్ డా వెంకటేశ్వర్ తెలిపారు.శుక్రవారం మాదక ద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా అంతర్జాతీయ వ్యతిరేక దినోత్సవం అవగాహన కార్యక్రమాల నిర్వహణ భాగంగా ఆర్డీవో కార్యాలయం నుంచి ఎమ్మార్ పల్లి సర్కిల్ వరకు నిర్వహించిన ర్యాలీ లో తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు, ఎస్పీ హర్షవర్ధన్ రాజు,మున్సిపల్ కమిషనర్ మౌర్య,శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్. ఉమ, రిజిస్టర్ ప్రొఫెసర్. రజిని,ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం,రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్,తుడా చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డి,డిప్యూటీ మేయర్ ఆర్సి ముని కృష్ణ తో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..డ్రగ్స్ రహిత జిల్లా కోసం మనమందరం కృషి చేద్దాం అని తెలిపారు.గౌరవ ముఖ్యమంత్రి జూన్26వ తేదీన మాదక ద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా అంతర్జాతీయ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మన రాష్ట్రాన్ని డ్రగ్స్,గంజాయి నుంచి విముక్తి చేయాలని దృఢ సంకల్పంతో ఉన్నారని,ఈరోజు పిల్లలందరిని ర్యాలీలో భాగస్వామ్యం చేశామని తెలిపారు.యువత ఈ మధ్యకాలంలో ఎక్కువమంది డ్రగ్స్ బారిన పడుతున్నారని అని అందరికీ తెలిసిన విషయమే అని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ డ్రగ్స్ లేని సమాజ రహిత జిల్లాగా డ్రగ్స్ రహిత సమాజ ఆంధ్రప్రదేశ్ గా అవ్వాలనేది ముఖ్యమంత్రి ఆలోచన అని తెలిపారు. మనలో చైతన్యం రావాలి ఎన్నో కుటుంబాలు డ్రగ్స్ బారిన పడి వాళ్ల కుటుంబమే కాకుండా ఇతరుల కుటుంబాలు కూడా డ్రగ్స్ బారిన పడుతున్నాయని తెలిపారు.డ్రగ్స్ వాడడం వలన ఆరోగ్యం కూడా క్షీణిస్తుందని కావున ప్రతి ఒక్కరిలోనూ చైతన్యం రావాలని అన్నారు.డ్రగ్స్ బారిన పడి ఇతర నేరాలకు పాల్పడుతూ ..మహిళల మీద కూడా అనేక విధాలుగా నేరాలు పాల్పడుతున్నారని అన్నారు.ఎస్పీ మాట్లాడుతూ..సమాజంలో డ్రగ్స్ అనే మహమ్మారి లేకుండా మనమందరము ఉద్యమంలా కృషి చేయాలని తెలిపారు. అందులో భాగంగా ఈరోజు అవగాహన ర్యాలీని నిర్వహించడం జరిగిందని తెలిపారు.డ్రగ్స్ పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన కలిగేలా సమాచారాన్ని అందరికీ తెలిసేలా మనమందరము భాగస్వామ్యం కావాలని తెలియజేశారు.డ్రగ్స్ యొక్క ప్రభావం సమాజం మీద ఏ విధంగా ఉంటుంది సమాజం నుంచి నిర్మూలించేలా ఏ విధంగా కృషి చేయాలనేది పాఠశాల,కళాశాలలో పోలీసు శాఖ,ఇతర శాఖల సమన్వయంతో ఎప్పటికప్పుడు తెలియజేస్తున్నారని తెలిపారు.అందరము భాగస్వామ్యం అయి దృఢ సంకల్పంతో డ్రగ్స్ రహిత జిల్లా కోసం కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్, ఎస్పీ అందరి చేత డ్రగ్స్ నియంత్రణ ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రవిమనోహరాచారి,అదనపు కమిషనర్ చరణ్ తేజ రెడ్డి,పెద్ద ఎత్తున విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పవన్ 2.0 ఎలా ఉంటుంది



నెల్లూరు, జూన్ 26, ఆంధ్రప్రదేశ్‌లో పొలిటికల్ హీట్ మళ్లీ పొగలు సెగలుగక్కుతోందా అంటే?.. పరిస్థితులు అలాగే కనిపిస్తున్నాయని అంటున్నారు పొలిటికల్ పండిట్స్. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా సుపరిపాలనకు తొలి అడుగు సభ జరిగింది. ఈ సభలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రసంగం చుట్టూ ఇప్పుడు కొత్త చర్చ మొదలైంది. తేడా చేస్తే? తొక్కి నార తీస్తామన్న డిప్యూటీ సీఎం మాటల్ని గుర్తు చేస్తూ?. పవన్ మళ్ళీ అఫెన్సివ్ మోడ్‌లోకి వచ్చారా అంటూ చర్చించుకుంటున్నాయి రాజకీయవర్గాలు. వైసీపీ రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నాలు చేస్తోందని ఆరోపించారాయన. పోలీసులపై ఒత్తిడి తెస్తోందని, ఇలాంటి పరిస్థితిని సహించే ప్రసక్తే లేదని క్లారిటీగా చెప్పేశారు పవన్. గొంతులు కోస్తాం? అన్న బెదిరింపులు పిచ్చి ధోరణి అంటూ తీవ్రంగా స్పందించారాయన. అలాంటి అసాంఘిక వ్యాఖ్యలకు భయపడేది లేదని, శాంతిభద్రతల విషయంలో అత్యంత కఠినంగా వ్యవహరించాల్సిందేనని అధికారులను ఆదేశించారు. ఇప్పుడీ వ్యాఖ్యల్ని ప్రస్తావిస్తున్న విశ్లేషకులు..ఏడాది తర్వాత పవన్ తీరు మారిందని చెప్పుకొస్తున్నారు. గడిచిన ఏడాది కాలంగా?. పాలన మీద, షూటింగ్స్‌పై దృష్టి పెట్టిన డిప్యూటీ సీఎం? ఇకనుంచి రాజకీయంగా విపక్షం మీద విరుచుకుపడేందుకు సిద్ధమైనట్టు కనిపిస్తోందని అంటున్నారు. సుపరిపాలనలో ఈ దిశగా సంకేతాలిచ్చినట్టు అంచనా వేస్తున్నారు పరిశీలకులు. ప్రభుత్వ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్ళడమేకాకుండా? వైసీపీ ఆరోపణలకు దీటైన కౌంటర్స్ ఇచ్చే దిశగా పవన్ వ్యూహం సిద్ధం చేసుకున్నట్టు కనిపిస్తోందని అంటున్నారు. సభలో ఉప ముఖ్యమంత్రి ప్రసంగాన్ని గమనిస్తే? ఈ విషయం క్లియర్‌గా అర్థమవుతోందని అంటున్నారు.పవన్ వ్యాఖ్యల ప్రకారం? గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవకతవకలు, అవినీతి వ్యవహారాలను విస్తృతంగా ప్రస్తావించి ఇప్పుడు ప్రజలకు వివరించాల్సిన సమయం వచ్చింది. ఇక సైలెంట్‌గా ఉంటే లాభం లేదని, వైసీపీ తిమ్మిని బమ్మిని చేసే ప్రయత్నంలో ఉందని భావిస్తున్నారట పవన్. విపక్షాల దుష్ప్రచారాన్ని తిప్పికొట్టడం, నిజాలను ప్రజల ముందుంచడం కూడా ప్రభుత్వ బాధ్యతేనని పవన్ అభిప్రాయపడుతున్నట్టు చెప్పుకుంటున్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు ఓవైపు పరిపాలన విషయంలో వేగంగా ఆడుగులు వేస్తుంటే?.దానికి తోడుగా పవన్ కూడా రాజకీయంగా వ్యూహాత్మక దూకుడు పెంచాలని నిర్ణయించుకున్నట్లు అంచనా వేస్తున్నారు పొలిటికల్ పండిట్స్. ప్రజా వేదికలపై ప్రభుత్వ ప్రతినిధిగా మాట్లాడుతూ? ఆల్‌రౌండర్ పాత్ర పోషించేందుకు పవన్‌కళ్యాణ్ సిద్ధమైనట్టు చెప్పుకుంటున్నారు. ప్రజలకు మంచి చేయాలంటే? నిజాలను చెప్పాలి, గత ప్రభుత్వంలో జరిగిన తప్పులు బహిర్గతం చేయాలన్నది డిప్యూటీ సీఎం ప్లాన్ అట. వాస్తవాల మీద నిర్మితమైన పాలన జరిగితేనే ప్రజలకు నమ్మకం పెరుగుతుందని సభలో అన్నారు పవన్ కళ్యాణ్. ఈ మాటలు కేవలం ఆయన వైఖరిని తెలియజేయడమే కాకుండా, ప్రతిపక్షాలపై స్పందించే కొత్త దిశను సూచిస్తున్నట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. అటు వైసీపీ ప్రభుత్వ కాలంలో జరిగిన రకరకాల అవకతవకలపై దర్యాప్తు వేగం పెరుగుతోంది. వాటి సారాంశాన్ని రాజకీయ పరంగా ప్రజలలోకి తీసుకెళ్లే బాధ్యతను పవన్ స్వయంగా తీసుకుంటున్నట్లు కనిపిస్తోందని అంటున్నారు. ఇందులో భాగంగా? రాబోయే రోజుల్లో ప్రెస్‌మీట్లు, పబ్లిక్ మీటింగ్స్ పెట్టే అవకాశం ఉందని అంటున్నారు. ఈ దిశగా జనసేన కార్యకర్తలకు కూడా సందేశాలు వెళ్ళబోతున్నాయట. మొత్తంగా సుపరిపాలన సభలో? పవన్ తన కొత్త రోల్ గురించి క్లియర్‌గా చెప్పినట్టే కనిపిస్తోందని అంటున్నారు పొలిటికల్ పరిశీలకులు.

# 5 వేల ఎకరాల్లో..ఏపీలో కొత్త ఎయిర్‌పోర్టు.

విజయవాడ, జూన్ 26,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాజధాని అమరావతి నిర్మాణానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్న సంగతి తెలిసిందే. అమరావితి అంతర్జాతీయ స్థా?యి నగరంగా తీర్చిదిద్దాలని భావిస్తున్న ఏపీ ప్రభుత్వం.. అమరావతిలో మౌలిక వసతుల ప్రాజెక్టులకు పెద్ద పీట వేస్తోంది. అమరావతిని ఇతర ప్రాంతాలతో అనుసంధానం చేసేందుకు అమరావతిలో అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మించాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. అలాగే స్పోర్ట్స్ సిటీ, అమరావతిలోక్రికెట్ స్టేడియం వంటి నిర్మాణాలను చేపట్టనుంది. ఈ నేపథ్యంలో రాజధాని అమరావతి భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని.. అమరావతి కోసం అదనంగా భూమిని సమీకరించాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. అమరావతి అదనపు భూసమీకరణకు ఏపీ కేబినెట్ కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.లో ఏపీ మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ కీలక విషయాలు వెల్లడించారు. అమరావతిలో అదనపు భూ సమీకరణకు జులై నెలాఖరులో సీఆర్డీఏ నోటిఫికేషన్ ఇస్తుందని మంత్రి నారాయణ వెల్లడించారు. అలాగే అదనపు భూ సమీకరణకు 2015 నాటి నిబంధనలే అమలు చేయనున్నట్లు తెలిపారు. దీనికి ఏపీ మంత్రివర్గం ఆమోదం తెలిపిందని వెల్లడించారు. అమరావతిలో 5000 ఎకరాల్లో అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మించనున్నారు. అలాగే 2,500 ఎకరాల్లో స్పోర్ట్స్ సిటీ, మరో 2,500 ఎకరాల్లో స్మార్ట్ ఇండస్ట్రీస్ ఏర్పాటు చేయాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకోసం 10 వేల ఎకరాలు అవసరమవుతుందని మంత్రి నారాయణ వెల్లడించారు.మరోవైపు అమరావతి భవిష్యత్తు అవసరాల కోసం అదనంగా 45 వేల ఎకరాలు సమీకరించనున్నట్లు మంత్రి పొంగూరు నారాయణ వెల్లడించారు. రాజధాని కోసం భూములిచ్చిన రైతులకు రిటర్నబుల్ ప్లాట్లు ఇవ్వాల్సి ఉంటుందన్న ఆయన.. ఈ నేపథ్యంలో ఎక్కువ భూమి అవసరమవుతోందన్నారు. మరోవైపు అమరావతిలో అనేక సంస్థలకు ప్రభుత్వం భూములు కేటాయిస్తోంది.రాజధాని అమరావతిని అంతర్జాతీయ నగరంగా తీర్చిదిద్దే క్రమంలో పలు కంపెనీలకు, కేంద్ర ప్రభుత్వ సంస్థలకు అమరావతిలో భూములు కేటాయిస్తోంది. ఇప్పటి వరకూ సుమారుగా 74 సంస్థలకు అమరావతిలో భూములు కేటాయించారు. మూడేళ్లలోగా అమరావతి నిర్మాణం పూర్తి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం అడుగులు వేస్తోంది.

# స్పోర్ట్స్ న్యూస్


## రింకూ సింగ్‌కు ప్రభుత్వ ఉద్యోగం.. సోషల్ మీడియాలో ప్రశ్నల వర్షం!

టీమిండియా క్రికెటర్ రింకూ సింగ్‌ను ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం బేసిక్ ఎడ్యుకేషన్ ఆఫీసర్(జిల్లా ప్రాథమిక విద్యా అధికారి)గా నియమించింది. అయితే ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం కొంతమందికి అస్సలు నచ్చలేదు. దీంతో సోషల్ మీడియాలో రింకూ సింగ్ నియామకంపై ప్రశ్నలు లేవనెత్తుతున్నారు.టీమిండియా విధ్వంసకర బ్యాటర్ రింకూ సింగ్‌కు యూపీ సర్కారు కీలక బాధ్యత అప్పగించి బేసిక్ ఎడ్యుకేషన్ ఆఫీసర్‌గా నియమించింది. అయితే రింకూ సింగ్ కేవలం 9వ తరగతి మాత్రమే పాస్ కావడంతో బేసిక్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ నియామకంపై ప్రజలు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. అంతర్జాతీయ స్థాయిలో రింకూ సింగ్ విజయాలను దృష్టిలో ఉంచుకొని క్రీడా కోటా కింద ఆయనను నియమించారు. దీనిపై విద్యా శాఖ డైరెక్టరేట్ మాట్లాడుతూ.. అంతర్జాతీయ పతక విజేతల ప్రత్యక్ష నియామక నియమావళి-2022 ప్రకారం బేసిక్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ నియామకం జరిగిందని




తెలిపింది. ఇప్పుడు మెడికల్, డాక్యుమెంట్స్ సమర్పించే ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంది.యూపీ ప్రభుత్వం రింకూ సింగ్‌ను బేసిక్ ఎడ్యుకేషన్ ఆఫీసర్‌గా నియమించడంపై కొంత మంది తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో వారు సోషల్ మీడియాలో రకరకాల పోస్టులు, కామెంట్లు పెడుతున్నారు. ఒక నెటిజన్ కామెంట్ చేస్తూ.. "ఇన్ని డిగ్రీలు ఉన్నప్పటికీ తక్కువ చదువుకున్న వారే ఇప్పుడు అర్హులుగా ఉన్నట్లు అనిపిస్తుంది. డిగ్రీ-శిక్షణ ఉన్నప్పటికీ నిరుద్యోగి లాఠీ దెబ్బలు తింటున్నారు. తక్కువ చదువుకున్నవారు అధికారి పదవికి అర్హులుగా నిరూపించుకుంటున్నారు" అని రాసుకొచ్చాడు. "ఆయనను క్రీడా మంత్రిని చేసి ఉంటే బాగుండేది.. 9వ తరగతి పాస్ అయిన వ్యక్తిని బేసిక్ ఎడ్యుకేషన్ ఆఫీసర్‌గా చేయడం విద్యను అగౌరవపరచడమే" అని రాసుకొచ్చాడు.రింకూ సింగ్ టీమిండియా తరఫున 2023లో ఐర్లాండ్ జట్టుపై తన టీ20 అరంగేట్రం చేశాడు. అయితే ఈ మ్యాచ్‌లో రింకూ సింగ్‌కు బ్యాటింగ్ చేసే అవకాశం లభించలేదు. దీనితో పాటు రింకూ సింగ్ ఈ సంవత్సరం ఇంగ్లాండ్ జట్టుపై తన చివరి టీ20 మ్యాచ్ ఆడాడు. ఈ మ్యాచ్‌లో రింకూ సింగ్ బ్యాట్ నుంచి కేవలం 9 పరుగులు మాత్రమే వచ్చాయి. ఇప్పటివరకు రింకూ సింగ్ భారత జట్టు తరఫున 33 టీ20 మ్యాచ్‌లు ఆడాడు. ఈ టీ20 మ్యాచ్‌లలో మొత్తం 546 పరుగులు చేశాడు. ఇందులో 3 అర్ధ సెంచరీలు ఉన్నాయి. రింకూ సింగ్ వన్డే ఫార్మాట్‌లో టీమిండియా తరఫున తన అరంగేట్రం 2023లో దక్షిణాఫ్రికాపై చేశాడు. ఈ మ్యాచ్‌లో రింకూ సింగ్ బ్యాట్ నుంచి 17 పరుగులు మాత్రమే వచ్చాయి. ఇప్పటివరకు రింకూ సింగ్ భారత జట్టు తరఫున 2 వన్డే మ్యాచ్‌లు మాత్రమే ఆడాడు.


## ఒస్ట్రావా గోల్డెన్ స్పైక్‌లో నీరజ్ చోప్రాకు గోల్డ్



ఇటీవల పారిస్ డైమండ్ లీగ్‌లో టైటిల్ గెలిచిన మంచి ఊపులో ఉన్న నీరజ్ చోప్రా మరో టైటిల్‌ను తన ఖాతాలో వేసుకున్నాడు. చెక్ రిపబ్లిక్‌లోని ఒస్ట్రావా వేదికగా మంగళవారం రాత్రి జరిగిన గోల్డెన్ స్పైక్ ఈవెంట్‌లో నీరజ్ చోప్రా మొదటి స్థానంలో నిలిచి స్వర్ణం కైవసం చేసుకున్నాడు. ఈ ఈవెంట్‌లో తొలిసారి బరిలోకి దిగిన నీరజ్ చోప్రా.. తొలి రెండు ప్రయత్నాల్లో విఫలమయ్యాడు. కానీ మూడో త్రోలో జావెలిన్‌ను 85.29 మీటర్లు విసిరాడు. ఆ తర్వాత వరుసగా 82.17, 81.01 మీటర్లు విసరగా.. చివరి ప్రయత్నంలో విఫలం అయ్యాడు.తొమ్మిది మంది పాల్గొన్న ఫైనల్‌లో 84.12 మీటర్లతో సౌతాఫ్రికా ఆటగాడు డౌ స్మిత్ రెండో స్థానంలో నిలవగా.. 83.63 మీటర్లు విసిరి గ్రెనెడా ఆటగాడు ఆండర్సన్ పీటర్స్ మూడో స్థానాన్ని దక్కించుకున్నాడు. ఇదిలా ఉండగా.. టైటిల్ గెలిచినా తన ప్రదర్శన పట్ల తీవ్ర అసంతృప్తికి గురైనట్లు నీరజ్ చోప్రా అన్నాడు. ట్రోఫీ గెలిచినందుకు ఆనందంగానే ఉన్నా ప్రదర్శనపై సంతోషంగా లేనన్నాడు. ఇంకా మెరుగైన ప్రదర్శన చేయాల్సిందన్నాడు.నీరజ్ చోప్రాకు ఈ సంవత్సరం అద్భుతంగా సాగింది. దోహాలో జరిగిన డైమండ్ లీగ్ ఓపెనర్‌లో నీరజ్ చోప్రా మొదటిసారిగా 90.23 మీటర్ల త్రోతో 90 మీటర్ల మార్కును అధిగమించాడు. అంతకు ముందు నీరజ్ చోప్రా 89.94 మీటర్ల ప్రదర్శనను అధిగమించాడు. ఈ మైలురాయిని అధిగమించినప్పటికీ నీరజ్ చోప్రా జర్మనీకి చెందిన జులియన్ వెబర్ 91.06 మీటర్ల తర్వాత రెండో స్థానంలో నిలిచాడు. దోహా తర్వాత నీరజ్ చోప్రా పోలాండ్‌లోని చోర్జోవ్‌లో జానస్ కుసోసిన్స్కి మెమోరియల్‌లో పాల్గొన్నాడు. అక్కడ నీరజ్ చోప్రా 84.14 మీటర్లు విసిరాడు. మళ్లీ జులియన్ వెబర్ 86.12 మీటర్లు విసరడంతో రెండో స్థానంలో నిలిచాడు. ఆపై నీరజ్ చోప్పా శుక్రవారం పారిస్ డైమండ్ లీగ్‌లో జులియన్ వెబర్‌ను చివరకు ఓడించాడు. అక్కడ భారత అథ్లెట్ తన మొదటి త్రోలోనే 88.16 మీటర్లతో అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నాడు.

## గంభీర్‌కు రవిశాస్త్రి క్లాస్.. ఇంగ్లండ్‌లో ఎలా గెలవాలో చెప్పేశాడు!






లీడ్స్ టెస్ట్‌లో భారత జట్టు ఘోర పరాజయం తర్వాత భారత మాజీ కోచ్ రవిశాస్త్రి ప్రస్తుత హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌కు ఒక కీలక సలహా ఇచ్చారు. టీమిండియా ఇంగ్లండ్‌లో విజయం సాధించడానికి అవసరమైన మంత్రాన్ని కూడా రవిశాస్త్రి వెల్లడించాడు.ఇంగ్లండ్‌తో జరిగిన మొదటి టెస్ట్ మ్యాచ్‌లో భారత్ ఓడిపోయిన తర్వాత రవిశాస్త్రి స్కై స్పోర్ట్స్‌తో మాట్లాడుతూ.."కొత్త కోచ్ గౌతమ్ గంభీర్ కఠినంగా వ్యవహరించాలి. పదేపదే తప్పులు చేస్తున్న ఆటగాళ్లను ఓటమికి బాధ్యులను చేయాలి. అవసరమైతే హెడ్ కోచ్ ఆటగాళ్లను కూడా మందలించాలి." అని అన్నారు.రవిశాస్త్రి మాట్లాడుతూ, "కోచింగ్ స్టాఫ్‌కు కూడా ఇందులో పెద్ద పాత్ర ఉందని నేను భావిస్తున్నాను. మ్యాచ్‌లోని సానుకూల అంశాలను కూడా మనం గుర్తుంచుకోవాలి. టీమిండియా కొత్త కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఈ మ్యాచ్‌లో తన పాత్రకు మించి ప్రదర్శన ఇచ్చాడు. ఈ మ్యాచ్‌లో ఐదు సెంచరీలు నమోదయ్యాయి, కానీ గెలవాలంటే మనం ప్రాథమిక అంశాలను మెరుగుపరచుకోవాలి. బ్యాటర్లు మైదానంలోకి వచ్చినప్పుడు తమ వికెట్‌కు ప్రాముఖ్యత ఇవ్వాలి. మీరు 500-600 పరుగులు చేసే స్థితిలో ఉంటే, జట్టు అవకాశాలను కోల్పోవడం సరికాదు. ఈ విషయాలలో హెడ్ కోచ్ కఠినంగా ఉండాలి. " అని రవిశాస్త్రి పేర్కొన్నారు. ఇందుకోసం డ్రెస్సింగ్ రూమ్‌లో కఠినత్వం చూపడం అవసరం అని సూచించారు.తొలి టెస్ట్ మ్యాచ్ విషయానికి వస్తే.. టీమిండియా ఇంగ్లండ్ చేతిలో ఘోర ఓటమిని చవిచూసింది. ఈ మ్యాచ్‌లో భారత జట్టు మొదట బ్యాటింగ్ చేసిన తొలి ఇన్నింగ్స్‌లో 471 పరుగులు చేసింది. బదులుగా ఇంగ్లండ్ 465 పరుగులు చేసింది. ఆ తర్వాత రెండో ఇన్నింగ్స్‌లో భారత జట్టు 364 పరుగులు చేయగా.. ఇంగ్లండ్ 5 వికెట్లు కోల్పోయి నాలుగో ఇన్నింగ్స్‌లో 371 పరుగుల లక్ష్యాన్ని ఛేదించింది.

## సూర్యకుమార్ యాదవ్‌కు సర్జరీ.. ఈ కీలక సిరీస్‌కు కూడా దూరం కానున్నాడా?

టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ విజయవంతంగా శస్త్రచికిత్స చేయించుకున్నాడు. సూర్యకుమార్ యాదవ్ కొంతకాలం స్పోర్ట్స్ హెర్నియా సమస్యతో బాధపడుతున్న సంగతి తెలిసిందే. సూర్య ఆస్పత్రి నుంచి ఒక ఫోటోను షేర్ చేశాడు. తాను ఒక సర్జరీ చేయించుకున్నట్లు ఆ పోస్టులో సూర్యకుమార్ యాదవ్ స్వయంగా తెలిపాడు. దీంతో సూర్యకుమార్ యాదవ్ కొంతకాలం పాటు ఆట నుంచి దూరంగా ఉండాల్సి వస్తుంది.34 ఏళ్ల సూర్యకుమార్ యాదవ్ ప్రస్తుతం జర్మనీలో ఉన్నాడు. అక్కడ సూర్యకుమార్ యాదవ్‌కు స్పోర్ట్స్ హెర్నియా కోసం విజయవంతంగా శస్త్రచికిత్స జరిగింది. ఈ విషయాన్ని సూర్య తన సోషల్ మీడియాలో పంచుకున్నాడు. శస్త్రచికిత్స సజావుగా జరిగిందని.. తాను ప్రస్తుతం కోలుకుంటున్నట్లు సూర్య పేర్కొన్నాడు. తన ఆరోగ్య స్థితి గురించి సూర్యకుమార్ యాదవ్ సోషల్ మీడియాలో ఒక చిత్రాన్ని పంచుకుంటూ.."నాకు స్పోర్ట్స్ హెర్నియాకు సంబంధించి కుడివైపు పొత్తికడుపు కింది భాగంలో శస్త్రచికిత్స జరిగింది. సర్జరీ సాఫీగా పూర్తి అయినందుకు సంతోషంగా ఉంది. ప్రస్తుతం నేను కోలుకుంటున్నాను. మళ్లీ మైదానంలోకి తిరిగి రావడానికి ఆత్రుతగా ఎదురుచూస్తున్నాను" అని సూర్యకువరోహిత్ శర్మ తర్వాత బీసీసీఐ టీ20 జట్టు పగ్గాలను సూర్యకుమార్ యాదవ్‌కు అప్పగించింది. సర్జరీ కారణంగా సూర్యకుమార్ యాదవ్ బంగ్లాదేశ్ పర్యటనకు వెళ్లే అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయి. సూర్య పూర్తిగా కోలుకోవడానికి 6 నుంచి 12 వారాలు పట్టవచ్చు. టీ20 జట్టుకు సూర్యకుమార్ యాదవ్ ఒక ముఖ్యమైన ఆటగాడు. టీ20 క్రికెట్‌లో సూర్యకుమార్ యాదవ్ అనేక అద్భుతమైన ఇన్నింగ్స్‌లు ఆడాడు. సూర్యకుమార్ యాదవ్ త్వరగా కోలుకోవాలని అతని అభిమానులు కోరుకుంటున్నారు.భారత క్రికెట్ జట్టు ప్రస్తుతం ఇంగ్లాండ్‌లో ఉంది. అక్కడ భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య 5 టెస్ట్ మ్యాచ్‌ల టెస్ట్ జరుగుతోంది. దీని తర్వాత భారత జట్టు బంగ్లాదేశ్ పర్యటనకు వెళ్తుంది. బంగ్లాదేశ్‌లో వన్డే, టీ20 సిరీస్‌లు ఆడతారు. మొదటి టీ20 మ్యాచ్ ఆగస్టు 26న, చివరి మ్యాచ్ ఆగస్టు 31న జరుగుతుంది.సూర్యకుమార్ యాదవ్ 30 ఏళ్ల వయసులో అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగేట్రం చేశాడు. సూర్య కుమార్ యాదవ్ ఒక టెస్ట్, 37 వన్డేలు, 83 టీ20 మ్యాచ్‌లు ఆడాడు. వన్డేలలో 773 పరుగులు, టీ20లలో 2598 పరుగులు చేశాడు. వన్డేలలో 4 అర్ధ సెంచరీలు సాధించాడు కానీ సెంచరీ చేయలేదు. టీ20లలో 4 సెంచరీలు, 21 అర్ధ సెంచరీలు చేశాడు.

## రిషబ్ పంత్ క్రికెట్‌కు కొత్త రూపాన్ని ఇస్తున్నడు.. టీమిండియా మాజీ కోచ్ చాపెల్ ప్రశంసలు..!





టీమిండియా స్టార్ క్రికెటర్ రిషబ్ పంత్‌పై ఆస్ట్రేలియా దిగ్గజ ప్లేయర్, టీమిండియా మాజీ కోచ్ గ్రెగ్ చాపెల్ ప్రశంసలు కురిపించారు. లీడ్స్‌లో ఇంగ్లండ్‌తో జరిగిన టెస్టులో బ్యాక్‌టుబ్యాక్ సెంచరీలు చేసిన విషయం తెలిసిందే. పంత్ తొలి ఇన్నింగ్స్‌లో 134, సెకండ్ ఇన్నింగ్స్‌లో 118 పరుగులు చేశాడు. ఈ మ్యాచ్ టీమిండియా ఐదువికెట్ల తేడాతో పరాజయం పాలైంది. ఈ క్రమంలో మాజీ కోచ్ స్పందిస్తూ పంత్ ఎంసీసీ ప్లేయింగ్ మాన్యువల్‌లో లేని షాట్లు ఆడుతున్నాడని.. అతన్ని తొలిసారి చూసినప్పుడు తనకు ఆడమ్ గిల్‌క్రిస్ట్‌కు గుర్తుకు తెచ్చాడని పేర్కొన్నారు. రిషబ్ చాలా వేగంగా పరుగులు చేస్తాడని.. అతని ప్రదర్శన అద్భుతమని పేర్కొన్నారు. పాత రోజుల్లో సాధ్యం కాదని షాట్లు ఆడడం చూడవచ్చని.. అతన్ని చూడడం ఉత్సాహంగా ఉంటుందని చాపెల్ పేర్కొన్నారు.క్రికెట్ మైదానంలో పంత్ ఏం చేయగలడో ఎవరికీ తెలియదని ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ తెలిపారు. మొదటి బంతి నుంచి అతని నుంచి ఏమి ఆశించాలో ఎప్పటికీ తెలియదని.. ఏ దశలోనైనా కదులుతూ ర్యాంప్ షాట్స్ ఆడగలడని చెప్పారు. తన బ్యాట్‌తో క్రికెట్‌కు కొత్త రూపాన్ని ఇస్తున్నాడని ప్రశంసించాడు. టీమిండియా కొత్త కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌ను సైతం ప్రశంసించాడు. గిల్‌కు ఇది గొప్ప టెస్ట్ మ్యాచ్ అని.. మంచి ఆరంభం లభించిందని.. విచారకరంగా ఫలిత్ భారత్‌కు అనుకూలంగా లేదని పేర్కొన్నాడు. మ్యాచ్‌లో చాలా మంచి విషయాలు ఉన్నాయని.. గిల్ కెప్టెన్‌గా, ఆటగాడిగా గొప్ప ఆరంభం అందుకున్నాడని.. అయితే ఫలితం మాత్రం లభించలేదన్నాడు. క్యాచ్‌లు జారవిడవకుండా ఉండి.. లోయర్ ఆర్డర్ మెరుగైన ప్రదర్శన ఇచ్చి ఉంటే ఫలితం భిన్నంగా ఉండేదని చాపెల్ చెప్పుకొచ్చారు.


## సౌదీకి షాక్ ఇచ్చిన బీసీసీఐ, ఈసీబీ..! టీ20 లీగ్‌కు సహాయ నిరాకరణ..!



భారత క్రికెట్ నియంత్రణ బోర్డు (ఃఅఅఎ), ఇంగ్లండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు (ఇఅః) సౌదీకి షాక్ ఇచ్చాయి. ఆ దేశ టీ20 లీగ్ ప్రాజెక్టుకు మద్దతు ఇచ్చేందుకు నిరాకరించాయి. సౌదీ టీ20 లీగ్‌ను అడ్డుకునేందుకు రెండుదేశాల బోర్డులు నిర్ణయించాయి. ఈ క్రమంలో రెండు బోర్డులు తమ ఆటగాళ్లు సౌదీ టీ20 ఈగ్‌లో పాల్గొనేందుకు ఎన్‌వోసీ ఇవ్వబోవడం లేదు. సౌదీ టీ20 లీగ్‌లో సుమారు రూ.3,442 కోట్ల పెట్టుబడి పెట్టనున్నట్లు సమాచారం. ఈ నెలలో లార్డ్స్‌లో జరిగిన ప్రపంచ టెస్ట్ చాంపియన్‌షిప్ (చిఅ) ఫైనల్ సందర్భంగా కొత్త లీగ్‌ను వ్యతిరేకించే విషయంలో ఐక్యంగా ఉండాలని ఈసీబీ, బీసీసీఐ అంగీకరించినట్లుగా బ్రిటిష్ వార్త పత్రిక గార్డియన్ ఓ కథనాన్ని ప్రచురించింది. కొత్త టోర్నీలో ఆడాలనుకునే ఆటగాళ్లకు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్లు (ఔూఅ) జారీ చేయకూడదని రెండు బోర్డులు అంగీకారానికి వచ్చాయి.ఐసీసీ వద్ద సైతం లాబీయింగ్ చేయాలని నిర్ణయించినట్లు ఆ నివేదిక తెలిపింది. మరోవైపు, క్రికెట్ ఆస్ట్రేలియా లీగ్‌లో సౌదీ భాగస్వామ్యం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు తెలుస్తున్నది. నివేదిక ప్రకారం.. సౌదీ అరేబియాకు ఆస్ట్రేలియాకు చెందిన ఎస్ఆర్‌జే స్పోర్ట్స్ ఇన్వెస్ట్‌మెంట్స్ కొత్త లీగ్‌ను ఏర్పాటు చేసేందుకు 400 మిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టడానికి హామీ ఇచ్చింది. ఇందులో, ఎనిమిది జట్లు ప్రతి సంవత్సరం వేర్వేరు వేదికల్లో నాలుగు టోర్నమెంట్లు ఆడతాయి. దీన్ని టెన్నిస్ గ్రాండ్ స్లామ్‌తో పోలుస్తున్నారు. బిగ్ బాష్ లీగ్ (ఃఃఒ) ఫ్రాంచైజీలు పాలకమండలి, రాష్ట్రాల యాజమాన్యంలో ఉన్నందున ప్రైవేట్ పెట్టుబడిదారుల నుంచి లాభాలను ఆర్జించడంపై సీఎ ప్రధానంగా లక్ష్యం పెట్టుకున్నది. ఇదిలా ఉండగా.. ఐసీసీ చైర్మన్‌గా జై షా కొనసాగుతున్నారు. ఈ విషయంలో బీసీసీఐకి మద్దతు తెలుపుతారా? లేకపోతే విరుద్ధంగా వెళ్తారా? అన్నది ఆసక్తికరంగా మారింది. అయితే, లీగ్ విషయంలో జై షా బీసీసీఐ విజ్ఞప్తికి విరుద్ధంగా వెళ్లే అవకాశం లేదని నివేదిక పేర్కొంది.

## అయ్యో పాపం! అండర్‌వేర్ లేకుండానే పరుగెత్తిన అథ్లెట్.. లైవ్‌లో షాకింగ్ దృశ్యం!

అమెరికన్ అథ్లెట్ క్రిస్ రాబిన్సన్ చెక్ రిపబ్లిక్‌లో జరిగిన ఒస్ట్రావా గోల్డెన్ స్పైక్ మీటింగ్‌లో 400 మీటర్ల హర్డిల్స్ రేసులో బట్టలు జారిపోవడంతో ఇబ్బందికర పరిస్థితిని ఎదుర్కొన్నాడు. ఈ రేసును టీవీలో ప్రత్యక్షప్రసారం చేశారు. ఒస్ట్రావాలోని గోల్డెన్ స్పైక్ ఈవెంట్‌లో హర్డిల్స్ రేసులో క్రిస్ రాబిన్సన్‌కు ఇబ్బందికరమైన క్షణం ప్రత్యక్షప్రసారం అయింది. అతని వస్త్రధారణలో సమస్య కారణంగా రేస్ సమయంలో అతని ప్రైవేట్ భాగాలు షార్ట్ నుంచి బయటకు వచ్చాయి. 24 ఏళ్ల ఈ రేసర్ 400 మీటర్ల రేసులో 250 మీటర్లు మిగిలి ఉండగానే తన ప్రైవేట్ పార్ట్స్ అనుకోకుండా



బయటకు కనిపించినప్పటికీ రేసులో విజయం సాధించాడు. రేసు లైవ్‌లో టెలికాస్ట్ అవుతోంది. క్రిస్ రాబిన్సన్ రేసులో ముందున్నందున కెమెరా అతనిపై దృష్టి సారించింది. ఈ క్రమంలో ఇప్పుడు ఈ దృశ్యం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ క్రమంలో ఈ వీడియో చూసిన నెటిజన్లు పలు రకాలుగా కామెంట్లు చేస్తున్నారు. చాలా మంది అతడిని ఆటపట్టిస్తున్నారు.మొత్తం పరుగు పందెం సమయంలో 24 ఏళ్ల క్రిస్ రాబిన్సన్ పదేపదే తన షార్ట్స్‌ను సర్దుకుంటూ కనిపించాడు. అదే సమయంలో క్రిస్ రాబిన్సన్ తన పోటీ వేగాన్ని కొనసాగించాడు. చివరి హర్డిల్‌ను దాటుకొని రేసులోని చివరి కొన్ని మీటర్లలో కూడా షార్ట్స్‌ను సర్దుకుంటూనే క్రిస్ రాబిన్సన్ 48.05 సెకన్ల సమయంతో ఈ ఈవెంట్‌లో విజయం సాధించాడు. ఫినిషింగ్ లైన్‌ను దాటిన తర్వాత రాబిన్సన్ నేలపై పడుకుని తన పోటీదారులను సిగ్గుపడుతూ చూశాడు. తన పరుగు ఈ విధంగా వార్తల్లో నిలుస్తుందని క్రిస్ రాబిన్సన్‌కు తెలుసు.ఈ మొత్తం ఈవెంట్ ప్రపంచవ్యాప్తంగా ప్రత్యక్షప్రసారం చేయబడింది. సోషల్ మీడియాలో విమర్శలు ప్రారంభం కాగానే.. గోల్డెన్ స్పైక్ ఈవెంట్‌ను కవర్ చేస్తున్న ప్రసారకర్తలు మిలియన్ల మంది ప్రేక్షకులకు క్షమాపణలు చెప్పాల్సి వచ్చింది. క్రిస్ రాబిన్సన్ విజయాన్ని రీప్లే చేసి మరీ చూపించారు. ఇందులో షార్ట్స్ నుంచి అతని ప్రైవేట్ భాగాలు బయటకు రాగా.. అతను కప్పుకోవడానికి విఫలయత్నం చేస్తున్నట్లు కనిపించాడు. ప్రపంచ అథ్లెటిక్స్ వ్యాఖ్యాత టిమ్ హచింగ్స్ ఇలా అన్నారు.

# కొత్తిమీర జ్యూస్ - డయాబెటీస్, కొలెస్ట్రాల్ సహా ఈ సమస్యలకు చెక్..!!



కొత్తమీర. ఆరోగ్య ప్రయోజనాలు పుష్కలం. శరీరానికి కావల్సిన అనేక పోషకాలు కొత్తిమీరలో ఉంటాయి. విటమిన్లు సి, ఎ, ఇలతోపాటు పాలిఫినాల్స్, ఫ్లేవనాయిడ్స్ కొత్తిమీరలో పుష్కలంగా లభ్యం అవుతాయి. యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. కొత్తిమీరను రోజూ ఉదయం పరగడుపునే జ్యూస్‌లా తీసుకోవటం ద్వారా శరీరానికి ఎంతో మేలు చేస్తుంది. గుండె జబ్బులు, క్యాన్సర్లు రాకుండా అడ్డుకోవచ్చు. శరీరంలో ఉండే ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. కొత్తిమీర తీసుకోవటం ద్వారా ప్రయోజనాల గురించి పలు పరిశోధనలు కీలక అంశాలు వెల్లడించాయి. కొత్తమీర జ్యూస్ ప్రతీ రోజు ఉదయం సమయంలో తీసుకోవటం ద్వారా ఇందులో ఉ ండే మైక్రోబియ ల్ గుణాలు పలు రకాల బ్యాక్టీరియా ఫంగస్ ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తాయి. దీంతో ఇన్ ఫెక్షన్లు తగ్గుతాయి. కొత్తిమీర జ్యూస్‌ను తాగితే సీజనల్ వ్యాధులను తగ్గించుకోవచ్చు. ఇందు లో సీ విటమిన్ ఎక్కువగా ఉంటుంది. రోజూ ఉదయం పరగడుపునే సేవిస్తుంటే శరరీంలో ఉండే కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. ముఖ్యంగా చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరు గుతుంది. రక్త నాళాల్లో ఉండే కొవ్వు కరిగిపోతుంది. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఇందులో ఉండే పొటాషియం రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో బీపీ కంట్రోల్ అవుతుంది. ఖనీలివతీవట ఃఎ అదే విధంగా.. కొత్తిమీర ఆకుల్లో ఉండే యాంటీ మైక్రోబియల్ గుణాలు జీర్ణ వ్యవస్థలో ఉండే చెడు బ్యాక్టీరియాను నాశనం చేస్తాయి. షుగర్ ఉన్నవారికి కూడా ఈ జ్యూస్ ఎంతగానో మేలు చేస్తుంది. కొత్తిమీర జ్యూస్ రోజూ తాగితే ఇన్సులిన్ సరిగ్గా ఉత్పత్తి అవడంతోపాటు శరీరం ఇన్సులిన్‌ను మరింత సమర్ధవంతంగా ఉపయోగించుకుంటుంది. కొత్తిమీరలో విటమిన్లు ఎ, సి, ఇ, కెరోటినాయిడ్స్ అధికంగా ఉంటాయి. ఇవి కంటి చూపును మెరుగు పరుస్తాయి. కళ్లు ఆరోగ్యంగా ఉండేలా చూస్తాయి. కొత్తిమీర జ్యూస్‌ను సేవించడం వల్ల చర్మం సైతం ఆరోగ్యంగా ఉంటుంది. కొత్తిమీర ఆకుల్లో ఉన్న యాంటీ మైక్రోబియల్, యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు చర్మ ఇన్‌ఫెక్షన్లను తగ్గి స్తాయి. కొత్తిమీర ఆకుల్లో ఉండే క్యాల్షియం, మెగ్నిషియం, ఫాస్ఫరస్ వంటి మినరల్స్ ఎముకలను దృఢంగా మార్చి ఆరోగ్యంగా ఉంచుతాయి. దీంతో.. ప్రతీ రోజు ఒక కొత్తిమీర జ్యూస్ ఇలా ఎన్నో రకాల ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది.



# కాలేయ ఆరోగ్యానికి ఈ పానీయాలు బెస్ట్!




మన శరీరంలో కాలేయం అత్యంత ముఖ్యమైన అవయవం అని మనం చెప్పుకున్నాం. అటువంటి కాలేయ ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరి పైన ఖచ్చితంగా ఉంటుంది. కాలేయం మన శరీరంలో రక్తాన్ని శుద్ధి చేయడమే కాకుండా, మన జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉండేలా చేసి, జీవక్రియ సక్రమంగా సాగేలా చేస్తుంది. కాలేయ ఆరోగ్యం కోసం పానీయాలు కాలేయం సరిగ్గా పని చేస్తేనే మనిషి ఆరోగ్యంగా జీవిస్తాడు. అటువంటి కాలేయ ఆరోగ్యం కోసం కొన్ని ఇంట్లోనే తయారు చేసుకునే తాగగలిగే పానీయాలు ఆయుర్వేదం సూచించింది. ఈరోజు మనం వాటి గురించి తెలుసుకుందాం. ఈ పానీయాలు తాగితే కాలేయ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. ఉసిరి జ్యూస్ భారతీయ ప్రాచీన వైద్య విధానంలో ఆయుర్వేదం చాలా ముఖ్యమైనది. అటువంటి ఆయుర్వేదం కాలేయ ఆరోగ్యం కోసం కొన్ని రకాల పానీయాలను సూచించింది. కాలేయ ఆరోగ్యం కోసం ఉసిరి రసం తాగడం ఎంతో మంచిది. ఇది కాలేయాన్ని డిటాక్సిఫై చేసి రోగనిరోధక శక్తిని పెంచి కాలేయ ఆరోగ్యాన్ని పెంపొందించడంలో సహాయం చేస్తుంది. ఇందులో ఉండే విటమిన్ సి మరియు యాంటీ ఆక్సిడెంట్లు కాలేయ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. 5 5 00:04 / 01:59 కలబంద జ్యూస్ కాలేయ ఆరోగ్యం కోసం కలబంద జ్యూస్ ను తాగడం చాలా మంచిదని ఆయుర్వేదం చెప్తుంది. కలబంద జ్యూస్ లో ఉండే యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు, విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు కాలేయ ఆరోగ్యానికి దోహదం చేస్తాయి. ఇవి జీర్ణక్రియలో సహాయపడతాయి. కాలేయ పనితీరును మెరుగుపరుస్తాయి. పసుపు కలిపిన పాలు, గ్రీన్ టీ కాలేయ ఆరోగ్యం కోసం పసుపు కలిపిన పాలు కూడా ఎంతో బాగా ఉపయోగపడతాయి. పసుపులో కర్కుమిన్ అనే పదార్థం ఉంటుంది. ఇది యాంటీ ఆక్సిడెంట్లను, యాంటీ ఇన్ఫ్లమేటరీ ప్రభావాలను కలిగి ఉంటుంది. ఇది మన శరీరంలో కాలేయానికి నష్టం జరగకుండా కాపాడుతుంది. కాలేయ ఆరోగ్యానికి గ్రీన్ టీ కూడా ఉపయోగపడుతుంది. అల్లం టీ, నిమ్మరసం, త్రిఫల నీరు అల్లం టీ కూడా కాలేయ ఆరోగ్యాన్ని కాపాడుతుంది. అల్లం టీ లోకాలేయాన్ని కాపాడడానికి మన జీర్ణక్రియను సక్రమంగా నిర్వహించడానికి కావలసిన యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి మాత్రమే కాకుండా కాలేయ ఆరోగ్యానికి నిమ్మరసం కలిపిన నీరు, త్రిఫల పానీయం వంటివి కూడా ఎంతో బాగా ఉపయోగపడతాయి. ఈ పానీయాలను రోజువారి జీవితంలో భాగంగా చేర్చుకుంటే కాలేయం ఆరోగ్యంగా ఉంటుంది. కాలేయానికి వచ్చే ఆరోగ్య ప్రమాదాల నుండి రక్షించడానికి వీలవుతుంది. గమనిక: ఈ కథనంలో ఇవ్వబడిన వివరాలు ఆరోగ్య నిపుణుల సూచనలు మరియు ఇతర ఆరోగ్య సంబంధిత నివేదికల ప్రకారం అందించబడ్డాయి. ఇది కేవలం మీ అవగాహన కోసం మాత్రమే. ఆరోగ్యానికి సంబంధించిన సమస్యల విషయంలో నిర్ణయాలు తీసుకునే ముందు వైద్యులను సంప్రదించడం ఉత్తమం.

# ఈ కారణాలతోనే మన నరాల ఆరోగ్యం ప్రమాదంలో... జాగ్రత్త!



ఆరోగ్యమే మహాభాగ్యం అంటారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి శరీరంలోని అన్ని అవయవాలు మీదనే కాదు మన శరీరంలోని నరాల వ్యవస్థ పైన మీద కూడా ప్రత్యేకమైన శ్రద్ధ పెట్టాలి. శరీరంలోని నరాలు మనం తినకూడని ఆహార పదార్థాలను తిన్నప్పుడు ప్రభావితమవుతాయి. ఆహారాల విషయంలో శ్రద్ధ తీసుకోవడం నరాల ఆరోగ్యానికి దోహదం చేస్తుంది. కొన్ని రకాల ఆహారాలు నరాల ఆరోగ్యాన్ని ఏవిధంగా దెబ్బతీస్తున్నాయి, న్యూరోపతి సమస్యలను ఏ విధంగా పెంచుతున్నాయనేది ప్రస్తుతం తెలుసుకుందాం. ఈ ఆహారపు అలవాట్లతో నరాల సమస్యలు ప్రస్తుత జీవన శైలి విధానంలో ఫాస్ట్ ఫుడ్స్ తినడం ప్రాసెస్ చేసిన ఆహారాలను తినడం నగరాలలో అలవాటుగా మారిపోయింది. ఈ ఆహారాలు మన నరాల ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తాయి. వీటిని అధికంగా తీసుకోవడం వల్ల న్యూరోపతి వంటి సమస్యలు వస్తాయి. ఈ పరిస్థితి మన నరాలకు నష్టం కలిగించడంతో పాటు కాళ్ళ మరియు చేతులలో నొప్పికి, వాపులకు కారణమవుతుంది. నరాలపైన, మెదడు ఆరోగ్యంపైన ప్రభావం చూపే ఆహారాలు ఇవే ముఖ్యంగా నూడిల్స్, ప్యాకేజ్ చేసిన స్నాక్స్, రెడీ టు ఈట్ భోజనాలు ఏవైతే ఉన్నాయో ఇవి మన శరీరంలో అనారోగ్యకరమైన కొవ్వులను పెంచుతాయి. ఇవి అనేక అనారోగ్య సమస్యలకు కారణమవుతాయి. ముఖ్యంగా నరాలపైన, మెదడు ఆరోగ్యంపైన ఇవి ప్రభావాన్ని చూపిస్తాయి. ఫలితంగా న్యూరోపతి లక్షణాలతో ఇబ్బంది పడే అవకాశం ఉంటుంది. కండరాల బలహీనతతో నరాల సంబంధిత వ్యాధులతో కష్టపడాల్సి వస్తుంది. 5 5 00:02 / 01:59 వీటికి అలవాటు పడితే నరాల సమస్యలు పక్కా అందుకే వైద్యులు నరాల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఆహారం విషయంలో జాగ్రత్తలు అవసరమని చెబుతున్నారు. నరాల ఆరోగ్యాన్ని రక్షించుకోవాలని భావించేవారు మంచి పౌష్టికాహారాన్ని తీసుకోవాలి. వారు విటమిన్లు, ఖనిజాలతో పుష్కలంగా ఉన్న సమతుల ఆహారాన్ని తీసుకున్నప్పుడు నరాలకు సంబంధించి ఎటువంటి ఇబ్బందులు బాధించవు. అలా కాకుండా ఫాస్ట్ ఫుడ్స్, జంక్ ఫుడ్స్ కు అలవాటు పడితే నరాల సంబంధిత సమస్యలు భవిష్యత్తులో మిమ్మల్ని తీవ్ర ఇబ్బందులకు గురిచేసి బాధ పెడతాయి. నరాల ఆరోగ్యం కోసం ఇవి తినండి ముఖ్యంగా నరాల ఆరోగ్యం కోసం పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, లీన్ ప్రోటీన్స్ వంటి ఆహారాలు తీసుకోవడం మంచి లాభాలను ఇస్తుంది. అంతేకాదు సమయం ప్రకారం వ్యాయామం చేయడం తగినంత నీటిని తీసుకుని శరీరాన్ని హైడ్రేటెడ్ గా ఉంచటం కూడా నరాల పనితీరుకు మద్దతునిస్తుంది. లివర్ ఆరోగ్యం కోసం ఈ పండ్లు తినండి నరాల ఆరోగ్యం కోసం ఏం తినాలన్న దానిపై అవగాహన అవసరం ముఖ్యంగా నరాల ఆరోగ్యం కోసం ప్రాసెస్ చేసిన ఆహారాల ప్రభావం ఏ విధంగా ఉంటుంది అనే దానిపైన నగర వాసులలో అవగాహన పెంచాల్సిన అవసరం ఉంది. ఆరోగ్యకరమైన ఆహారపు ఎంపికలను చేసుకోవడం ద్వారా నరాల సమస్యలను తగ్గించుకోవచ్చు. దీర్ఘకాలం మంచి ఆరోగ్యాన్ని ప్రోత్సహించడానికి, నరాల వ్యాధుల నుండి దూరంగా ఉండడానికి మంచి ఆహారం కూడా కీలకమనే విషయం ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి.

# పీరియడ్ నొప్పుల కోసం మెడిసిన్ దండగ.. నొప్పులు తగ్గించే ఆహారాలు ఉండగా!



చాలా మంది మహిళలు పీరియడ్స్ సమయంలో చాలా అసౌకర్యాన్ని అనుభవిస్తారు. ప్రతీ నెల పీరియడ్ వస్తుంది అంటేనే భయపడేవారు లేకపోలేదు. కడుపు నొప్పి, నడుం నొప్పి సమస్యలతో లేవలేని స్థితిలో ఉండే మహిళలు ఇంకా చాలా మందే ఉన్నారు. అయితే, కొన్ని ఆహారాలు మహిళలకు సంబంధించి పీరియడ్స్ నొప్పిని తగ్గించడంలో సహాయపడతాయి. వీటిని మీ ఆహారంలో చేర్చడం వలన ఉపశమనం అందించవచ్చు . పీరియడ్స్ సమయంలో ఇవి తినండి మంచి పౌష్టికాహారం మహిళల మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. మహిళలు పీరియడ్స్ సమయంలో కొన్ని ఆహారాలు తింటే, నెలసరి కారణంగా కలిగే కడుపునొప్పి, నడుము నొప్పి వంటి సమస్యల నుండి బయటపడవచ్చు. మహిళలు పీరియడ్స్ సమయంలో పండ్లు తింటే నెలసరి నొప్పి నుంచి ఉపశమనం పొందవచ్చు. అరటిపండ్లు మరియు నారింజ వంటి పండ్లు విటమిన్లు మరియు ఖనిజాలతో సమృద్ధిగా ఉంటాయి. పండ్లు నెలసరి నొప్పులను తగ్గించడంలో సహాయపడతాయి. వీటితో నెలసరి నొప్పి నుండి రిలీఫ్ మహిళలు పాలకూర వంటి ఆకుకూరలను భాగంగా చేసుకోవడం వల్ల కూడా పీరియడ్స్ నొప్పి నుండి ఉపశమనం పొందవచ్చు. ఓట్స్ మరియు బ్రౌన్ రైస్ వంటి ధాన్యాలలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఫైబర్ జీర్ణక్రియకు సహాయపడుతుంది. శక్తి స్థాయిలను నిర్వహిస్తుంది. వీటిని తీసుకోవడం పీరియడ్స్ సమయంలో వచ్చే మూడ్ స్వింగ్స్ మరియు అలసటను నిర్వహించడంలో సహాయపడుతుంది. ఇవి తిన్నా ఆ నొప్పులు రావు బాదం మరియు వాల్నట్ వంటి పప్పులు ఆరోగ్యకరమైన కొవ్వులను కలిగి ఉంటాయి. ఈ కొవ్వులు వాపులు, నొప్పులను తగ్గిస్తాయి. ఫ్లాక్స్ సీడ్స్ వంటి గింజలు ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలతో సమృద్ధిగా ఉంటాయి, ఇవి కూడా పీరియడ్ నొప్పిని తగ్గించడంలో సహాయపడతాయి. మన ఆహారంలో తీసుకునే లీన్ ప్రోటీన్స్ కూడా నెలసరి నొప్పి నుంచి కాపాడతాయి. ంశ్రీబనీ మంచి ఆహారపు అలవాట్లతో బహిష్టు సమస్యల నుండి రిలీఫ్ చికెన్, చేపల వంటి లీన్ ప్రోటీన్లు పీరియడ్స్ సమయంలో నొప్పులను తగ్గిస్తాయి. హెర్బల్ టీలు నెలసరి సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తాయి. నెలసరి సమయంలో మంచి ఆహారపు అలవాట్లతో బహిష్టు నొప్పుల నుంచి, సమస్యల నుంచి రిలీఫ్ పొందవచ్చు.

# కోడిగుడ్డుతో లాభాలే, ఈ సమస్యలు ఉన్న వారు తింటే డేంజర్..!!

1 కోడిగుడ్డు సంపూర్ణ పౌష్టికాహారం. ఆరోగ్య పరంగా మేలు చేస్తుంది. ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. రోజుకు ఒక గుడ్డును తీసుకోవటం ద్వారా ఆరోగ్యంగా ఉంటారని వైద్యులు చెబుతారు. గుడ్డులో కావాల్సిన ప్రొటీన్స్... మినరల్స్ లభ్యం అవుతాయి. గుడ్డుతో పలు రకాల వంటకాలు చేసుకోవటం ద్వారా శరీరానికి కావాల్సిన శక్తి అందుతుంది. అయితే , కొన్ని రకాల సమస్యలు ఉన్న వారు మాత్రం కోడిగుడ్డుకు దూరంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. మరి.. కోడిగుడ్లు ఎవరు తిన కూడదు... నిపుణులు ఏం చెబుతున్నారు.. కోడిగుడ్డు అన్ని వయసుల వారికి పౌష్టికాహారం. మధుమేహం ఉన్న వారు కోడిగుడ్డు తినటం పైన భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. అయితే, షుగరు వ్యాధి గ్రస్తులు తాము చికిత్స తీసుకుంటున్న వైద్యుడి సూచనల మేరకే తీసుకోవటం మంచిది. ఇక.. చర్మ అలర్జీలు ఉన్నవారు కోడిగుడ్డును తీసుకోకపోవటం ఉత్తమమని చెబుతున్నారు. అలర్జీలు ఉన్న వారందరికీ కోడిగుడ్డు రియాక్షన్ కలిగించక పోవచ్చు. కొందరికి మాత్రం సమస్యలు ఉంటాయి. ఇటువంటి వారు కోడిగుడ్డు తిన్న తరువాత వాంతులు, విరేచనాలు అవడం, చర్మంపై దురదలు వంటి లక్షణాలతో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుంది. కొందరికి కోడిగుడ్లను తిన్న తరువాత కడుపు ఉబ్బరంగా మారుతుంది. సరిగ్గా జీర్ణం అవ్వదు. ఆ తరువాత మలబద్దక సమస్య ఏర్పడుతుంది. ఇలాంటి సమస్యలను ఎదుర్కొంటున్న వారు కోడిగుడ్లకు దూరంగా ఉండటం మంచిది. ఇక, మూత్ర పిండాల్లో రాళ్ల సమస్య ఉన్న వారికి కోడిగుడ్డు మంచిది కాదని పరిశోధనలు స్పష్టం చేస్తున్నాయి. కోడిగుడ్లలో ఉండే క్యాల్షియం కారణంగా కిడ్నీ లో స్టోన్స్ కరిగే గుణాన్ని తగ్గిస్తుంది. మరింత పెంచే అవకాశమూ ఉంటుంది. స్టోన్స్ వచ్చి తగ్గిన వారు లేదా ఆ సమస్యతో ఇంకా బాధ పడుతున్న వారు గుడ్లను తినక పోవటం మంచింది. అదే విధంగా అధిక కొలెస్ట్రాల్‌తో బాధపడుతున్నవారు కూడా కోడిగుడ్లను తినకూడదు. అధికంగా కొలెస్ట్రాల్ ఉంటే శరీరంలో ఎల్‌డీఎల్ పెరిగి.. రక్త నాళాల సమస్యలతో గుండె పైన ప్రభావం పడుతుంది. వీరు వైద్యుల సూచన మేరకే కోడిగుడ్లు తీసుకోవటం మంచింది.


సినిమా


# పోలీస్ వారి హెచ్చరిక " టీజర్ ను ఆవిష్కరించిన హీరో సుధీర్ బాబు





అభ్యుదయ దర్శకుడు బాబ్జీ దర్శకత్వంలో బెల్లి జనార్ధన్ నిర్మాతగా తూలికా తనిష్క్ క్రియేషన్స్ పతాకంలో రూపొందిన " పోలీస్ వారి హెచ్చరిక" టీజర్ ను తన కార్యాలయంలో సుధీర్ బాబు ఆవిష్కరించారు. ఈ చిత్రానికి కిషన్ సాగర్, నళినీ కాంత్ సినిమాటోగ్రాఫర్స్ గా పనిచేయగా గజ్వేల్ వేణు ఈ చిత్రానికి సంగీతాన్ని అందించారు. శివ శర్వాణి ఈ చిత్రానికి ఎడిటింగ్ వర్క్ చేశారు. కాగా నేడు నవ దళపతి సుధీర్ బాబు చేతుల మీదగా ఈ చిత్ర టీజర్ విడుదల కావడం జరిగింది. ఈ సందర్భంగా నవ దళపతి సుధీర్ బాబు మాట్లాడుతూ... "దర్శకుడు బాబ్జీ మా మామగారైన సూపర్ స్టార్ కృష్ణ గారికి బాగా దగ్గరివాడు. దేశ వ్యాప్తంగా ఉన్న కృష్ణ గారి అభిమానులందరికీ సుపరిచితుడు. అటువంటి బాబ్జీ గారి దర్శకత్వం లో రూపొందిన ఈ చిత్రం టీజర్ ను నా చేతుల మీదుగా ఆవిష్కరించడం నాకు సంతోషాన్ని కలిగిస్తుంది. టీజర్ అంటే రక రకాల వ్యాపకాలతో, రకరకాల మూడ్స్ తో ఉండే ప్రేక్షకులనుచిటిక వేసి మనవైపుకు తిప్పుకునే అస్త్రం. "పోలీస్ వారి హెచ్చరిక" అలా ఒక అస్త్రంలా ఆకర్షణీయంగా, రిచ్ గా ఉంది" అన్నారు. దర్శకుడు బాబ్జీ మాట్లాడుతూ... "నేను ఏ సినిమా చేసినా ఆ సినిమా తాలూకు ఏదో ఒక కార్యక్రమాన్ని కృష్ణ గారి చేతుల మీదుగా జరుపుకునే వాడిని, ప్రస్తుతం కృష్ణ గారు భౌతికంగా మన మధ్య లేకపోవడం తో ఈ సినిమా కు సంబంధించిన ఒక్క కార్యక్రమం కూడా ఆయన చేతుల మీదుగా జరుపుకోలేక పోయాననే లోటు ఇలా సుధీర్ బాబు గారు ఈ టీజర్ ను విడుదల చేయడం తో తీరిందని" అన్నారు. నిర్మాత బెల్లి జనార్ధన్ మాట్లాడుతూ... "ఒక కొత్తనిర్మాతగా నేను నిర్మించిన ఈ సినిమాకు సంబంధిన ప్రమోషన్ కార్యక్రమాలకు సినీ పరిశ్రమలోని ప్రముఖులు హాజరు కావడం, టైటిల్ ను, ఫస్ట్ లుక్ ను, లిరికల్ సాంగ్స్ ను, ఆడియోను ఆవిష్కరించడం వంటి సంఘటనలు నన్ను ఆనందపరుస్తున్నాయి" అని పేర్కొన్నారు. చిత్ర కథానాయకుడు సన్నీ అఖిల్ మాట్లాడుతూ... "సినిమా లో హీరో పాత్ర అనగానే అందమైన కాస్ట్యూమ్స్ ధరించి, హీరోయిన్ వెంటపడి డ్యూయెట్ లు పాడడం జరుగుతుందని కానీ ఈ చిత్రంలో సంఘ వ్యతిరేక శక్తుల కారణంగా మతిభ్రమించి తిరుగుతూ క్లైమాక్స్ కు తెర తీసేఒకానొక సగటు యువకుని పాత్ర లో నటిస్తున్నానని, నాలోని నటుడిని ఆవిష్కరించుకునే అద్భుతమైన ఆస్కారాన్ని ఈ పాత్ర నాకు అందించింది" అన్నారు. తారాగణం: సన్నీ అఖిల్, అజయ్ ఘోష్, రవి కాలే, షాయాజీ షిండే, శుభలేఖ సుధాకర్, కాశీ విశ్వనాథ్, జబర్దస్త్ వినోద్, జబర్దస్త్ పవన్, జబర్దస్త్ శాంతి స్వరూప్, హిమజ, శంకరాభరణం తులసి, జయ వాహిని, మేఘనా ఖుషి తదితరులు. సాంకేతిక నిపుణులు : దర్శకుడు : బాబ్జీ నిర్మాత : బెల్లి జనార్ధన్ బ్యానర్ : తూలికా తనిష్క్ క్రియేషన్స్సంగీతం : గజ్వేల్ వేణు కెమెరా : కిషన్ సాగర్, నళినీ కాంత్ఎడిటర్ : శివ శర్వాణి సహ నిర్మాత : ఔఖ సుబ్బా రాయుడు పిఆర్ఓ : మధు విఆర్ డిజిటల్ మార్కెటింగ్ : డిజిటల్ దుకాణం



# ఓటిటికి నేను కూడా సిద్ధమే

## నాగ్ నాకు స్ఫూర్తి అంటూ చిరు కామెంట్స్




తాను కూడా ఓటీటీలోకి ఎంట్రీ ఇచ్చేందుకు సిద్ధమేనంటూ అగ్ర కథానాయకుడు చిరంజీవి సంచలన ప్రకటన చేశారు. తాజాగా జరిగిన 'కుబేర' సక్సెస్ మీట్‌లో తన స్పీచ్‌తో అందరినీ ఉత్సాహపరిచిన ఆయన నాగార్జునపై ప్రశంసల వర్షం కురిపించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. నాగ్ తనకు ఎన్నో విషయాల్లో స్ఫూర్తిన్నిస్తుంటారని చెప్పారు. 'నాగార్జున ఎన్నో విషయాల్లో నాలో స్ఫూర్తినింపుతుంటారు. ఆరోగ్యం, నడవడిక, ఆలోచనలు, స్థితప్రజ్ఞత.. ఇలా ఎన్నో విషయాలు ఆయనలో నాకు నచ్చుతాయి. ఏం జరిగినా ఎంతో ప్రశాంతంగా ఉంటాడు. నేను కూడా భవిష్యత్తులో ఏమైనా అవసరం వచ్చి ఓటీటీలో సినిమాలు చేయాల్సి వచ్చినా రెడీ.. దానికి ఇప్పటినుంచే మానసికంగా సిద్ధంగా ఉండాలి. ఈ విషయంలోనూ నాగార్జున తీసుకున్న నిర్ణయం నాకు స్ఫూర్తి. ఓకే అన్నాను కదా అని రేపు ఉదయాన్నే స్క్రిప్ట్‌లు తీసుకొని వచ్చేయకండి' అంటూ సరదాగా చెప్పారు చిరంజీవి. ప్రస్తుతం ఈ కామెంట్స్ వైరల్‌గా మారాయి. త్వరలోనే ఆయన్ను ఓటీటీలో కూడా చూడొచ్చని అభిమానులు భావిస్తున్నారు. ఇప్పటికే సీనియర్ హీరోలంతా ఏదోరకంగా ఓటీటీ ప్రేక్షకులకు దగ్గరైన విషయం తెలిసిందే. పలు కార్యక్రమాలకు బాలకృష్ణ వ్యాఖ్యాతగా వ్యవహరిస్తూ ఆకట్టుకుంటున్నారు. వెంకటేశ్ 'రానా నాయుడు'తో అలరించారు. ఇక చిరు కూడా ఓటీటీలోకి ఎంట్రీ ఇస్తున్నారని గతేడాది వార్తలు వచ్చాయి. ఓటీటీలో తెరకెక్కే ప్రాజెక్ట్‌లకు కథే బలం. అందుకే బలమైన కథ కోసం వెతుకుతున్నారని.. కొంతమంది రచయితలకు చిరంజీవి తన వయసుకు తగిన బలమైన కథ రాయాలని సూచించినట్లు కూడా అప్పట్లో వార్తలు వచ్చాయి. తాజాగా ఈ ఓటీటీ కామెంట్స్‌పై మరోసారి ఈ విషయం తెర పైకి వచ్చింది.

# సితారే జమీన్ పర్..ఓ మంచి సినిమా

## ఎక్స్ వేదికగా మహేశ్‌బాబు ప్రశంసలు



ఆమిర్ ఖాన్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన చిత్రం 'సితారే జమీన్ పర్' ఇటీవల ప్రేక్షకుల ముందుకువచ్చి ఈ అందరి హృదయాలను కదిలించేస్తోంది. ఇప్పటికే నెట్టింట ప్రశంసలు అందుకున్న ఈ సినిమాకు మహేశ్ బాబు కూడా ఫిదా అయ్యారు. ఎక్స్ వేదికగా దీనిపై పోస్ట్ పెట్టారు. 'అద్భుతమైన సినిమా. ఆమిర్ ఖాన్ ఇతర క్లాసిక్ సినిమాల్లాగానే 'సితారే జమీన్ పర్' కూడా మిమ్మల్ని నవ్విస్తుంది, ఏడిపిస్తుంది, చప్పట్లు కొట్టేలా చేస్తుంది. 'సితారే జమీన్ పర్' చూశాక కచ్చితంగా చిరునవ్వుతో బయటకు వస్తారు' అంటూ చిత్రబృందాన్ని అభినందించారు. ఈనెల 20న ప్రేక్షకుల ముందుకువచ్చిన 'సితారే జమీన్ పర్' సామాన్యుల నుంచి సెలబ్రిటీల వరకూ అందరి మనసులను దోచుకుంటోంది. విడుదలకు ముందు ఏర్పాటుచేసిన ప్రత్యేక ప్రదర్శనల్లోనే పలువురు ప్రముఖులు దీనిపై ప్రశంసలు కురిపించారు. క్రికెట్ దిగ్గజం సచిన్ తెందుల్కర్, బాలీవుడ్ హీరో షారుక్‌ఖాన్, రాజ్యసభ ఎంపీ సుధామూర్తి దీనిపై ప్రశంసలు కురిపించారు. ఈ సినిమా సమాజంలో మార్పు తీసుకురాగలదని అభిప్రాయం వ్యక్తంచేశారు. మానసిక దివ్యాంగులను ఎవరూ తక్కువ చేసి చూడకూడదనే సందేశాత్మక చిత్రమిదన్నారు. 'తారే జమీన్ పర్'కు సీక్వెల్‌గా వచ్చిన చిత్రమిది. మానసికంగా సవాళ్లు ఎదుర్కొంటున్న వాళ్లకు ఓ కోచ్ బాస్కెట్ బాల్ క్రీడలో శిక్షణ ఇచ్చి, వాళ్లను మేటి ఆటగాళ్లుగా తీర్చిదిద్దే ఇతివృత్తంగా రూపొందింది. ఆమిర్‌ఖాన్ ఇందులో కోచ్‌గా కనిపించి సినీప్రియులను ఆకట్టుకుంటున్నారు.

# వరుస హిట్లతో దూసుకుపోతున్న రష్మిక

## కుబేరలో అద్భుత నటన అంటూ నాగ్, చిరుల పొగడ్తలు

నేషనల్ క్రష్ రష్మిక ఈ మధ్య వరుస హిట్స్ కొడుతూ గోల్డెన్ లెగ్‌గా మారింది. ఆమె ఇటీవలి కాలంలో నటించిన అన్ని చిత్రాలు మంచి విజయాలు సాధించాయి. రీసెంట్‌గా వచ్చిన కుబేర చిత్రం కూడా పెద్ద విజయం సాధించింది. కుబేర చిత్రం శేఖర్ కమ్ముల దర్శకత్వంలో తెరకెక్కగా, ఇందులో ధనుష్, రష్మిక, నాగార్జున ప్రధాన పాత్రలు పోషించారు. జూన్ 20న విడుదలైన ఈ చిత్రం మంచి విజయం సాధించింది. తమిళంలో కంటే తెలుగులోనే ఈ చిత్రం ఎక్కువగా ఆడేస్తోంది. తెలుగు, ఓవర్సీస్‌లో మాత్రం కుబేర దుమ్ముదులిపేస్తోంది. ఇప్పటికే అరవై కోట్లకు పైగా గ్రాస్ సాధించినట్టుగా సమాచారం.కుబేరా' చిత్రం బ్లాక్‌బస్టర్ టాక్ తెచ్చుకోవడంతో తాజాగా సక్సెస్ మీట్ నిర్వహించారు. ఈ సక్సెస్‌మీట్‌కి మెగాస్టార్ చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా దర్శకుడు శేఖర్ కమ్ముల, నటులు నాగార్జున, ధనుష్‌లపై చిరంజీవి ప్రశంసల వర్షం కురిపించారు. అయితే ఈ ఈవెంట్‌లో రష్మిక మందన్నపై చిరంజీవి, నాగార్జున చేసిన కామెంట్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. నాగార్జున మాట్లాడుతూ, 'శేఖర్ కమ్ముల ఇచ్చిన ఈ పాత్ర మొదట ఇబ్బందిగా అనిపించినా, నా పెర్ఫార్మెన్స్‌కి మంచి స్పందన రావడంతో చాలా సంతృప్తిగా ఉంది. ఆ క్రెడిట్ పూర్తిగా శేఖర్‌కే చెందుతుంది' అన్నారు. ఇక రష్మిక గురించి మాట్లాడుతూ.. ఆమెను అందరూ నేషనల్ క్రష్ అంటారు, ఇప్పటి నుండి నాకు క్రష్. క్షణక్షణంలో శ్రీదేవి ఎలా కనిపించారో, రష్మిక ఈ సినిమాలో అలా కనిపించింది అని వ్యాఖ్యానించారు. ఆయన మాటలపై రష్మిక ఎంతో సంతోషపడింది. ఇక మెగాస్టార్ చిరంజీవి కూడా రష్మికపై ప్రశంసలు కురిపిస్తూ ' నేను చెప్పాల్సింది నువ్వే చెప్పేశావ్ నాగ్. రష్మిక నేషనల్ క్రష్ మాత్రమే కాదు.. నా క్రష్ కూడా. నీ మొదటి సినిమా ఈవెంట్‌కి కూడా నేనే గెస్ట్‌గా వచ్చాను. అప్పటి నుంచి నీ అభినయాన్ని గమనిస్తున్నా . సినిమా సినిమాకి నీ ఇమేజ్ పెరుగుతూనే ఉంది. కుబేరా చిత్రంలో రష్మిక మొదట్లో మోసపోయే సీన్ చూస్తే నాలో సౌందర్యని గుర్తుకు తెచ్చింది. క్లైమాక్స్ ముందు చిన్న పిల్లాడిని చేతిలో పట్టుకున్నప్పుడు నీ యాక్టింగ్ అసాధారణంగా ఉంది. స్క్రీన్ మీద నువ్వు కనిపిస్తే నీ కళ్లకే అట్టిపడిపోతాం. నువ్వు కళ్లతోనే నటించగలవు. నువ్వు నేషనల్ క్రష్ కాదు? ఇంటర్నేషనల్ క్రష్' అంటూ చిరంజీవి రష్మికపై ప్రశంసలు కురిపించారు.




Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**